


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్...




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 134 | మంగళవారం 19 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం



### ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్

### హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### ట్రక్కును ఢీకొన్న కంటెయినర్..పదిమంది మృతి

మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లిఒ బృందందతో వెళుతున్న ట్రక్కును కంటెయినర్ ఢీకొనడంతో పదిమంది దుర్మరణం చెందారు. ముంబై – అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

## మరింత పటిష్ఠంగా భారత్-నార్వే బంధం



### ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం

### ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు

### నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన

భారత్–నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు



### ముస్లింలకు సిఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక

ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉదరదని యూపి ప్రభుత్వం హెచ్చరించింది. రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని అన్నారు. లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. ’రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి’ అని అన్నారు. ’ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు.

## బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ

### చంద్రబాబు కావలి పర్యటన

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు ‘మత్స్యకార సేవలో‘ కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి





### సిఎం చంద్రబాబుతో ప్రతినిధుల భేటీ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ భారీ పెట్టుబడితో తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ సీఈఓ గోవింద రాజన్ నేతృత్వంలోని బృందం సీఎంను మర్యాదపూర్వకంగా కలిసింది.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర పరిష్కారం



### జైళ్లను సంస్కరించి ఆధునీకరిస్తున్నాం

### రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

### కుటుంబంతో కలసి శ్రీవారి దర్శనం

రాష్ట్రంలో సంచలనమైన కేసులను త్వరితగతిన విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పనిచేస్తున్నాయని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అవసరమైతే మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జైల్ సిబ్బంది, పోలీసులు వేరన్నారు. ఖైదీల్లో పరివర్తన కోసం జైల్ సిబ్బంది వారికి దగ్గరగా ఉంటూ.. మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బుల్లెట్ మోటార్ సైకిల్ మోడళ్లను సీఎం పరిశీలించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

## ఇరాన్-అమెరికా యుద్ధానికి తెర?..

### పశ్చిమాసియాలో యుద్ధం ముగించేందుకు అమెరికాకు ఇరాన్ కొత్త ప్రతిపాదన

### ఇరు దేశాల మధ్య మధ్యవర్తిగా పాకిస్థాన్ కీలక చర్చలు

### సమయం మించిపోతోందంటూ ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్

### అమెరికా షరతులు కఠినంగా ఉన్నాయని ఇరాన్ అసంతృప్తి



### బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

### సిరిసిల్లలో బిఆర్ఎస్, బిజెపిల ఘర్షణతో ఉద్రిక్తత



## నిజామాబాద్‌కు పంగానామాలు

### ఇచ్చిన హామీలను పట్టించుకోని రేవంత్

### తలెత్తుకోలేక పోతున్న పిసిసి చీఫ్

### మీడియా సమావేశంలో ఎంపి అర్వింద్ విమర్శలు



## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్‌లను మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించ డాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇకపోతే కోర్టు కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. రోడ్లపై నమాజుతో ప్రజలకు ఇబ్బంది క లిగించవద్దని హెచ్చరించింది.

## బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్టయిన నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలపై బీజేపీ శ్రేణులు దాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు బీఆర్ఎస్ నేతలు గాయపడ్డారు. బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడినప్పటికీ బీఆర్ఎస్ నేతలు నిరసనలు ఆపలేదు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ఉద్రిక్తతలు తలెత్తడంతో జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే, డీఎస్పీ నాగేంద్రచారి బీజేపీ నేతలను అడ్డుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక బీఆర్ఎస్ నేతలను సముదాయించి పంపించారు.

## నిజామాబాద్‌కు పంగనామాలు

నిజామాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారని స్థానిక ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ హామీలు ఏమయ్యాయని అన్నారు. ఈ హామీలు నెరవేర్చకపోవడంతో పిసిసి చీఫ్ తలెత్తుకోలేక పోతున్నారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకే జిల్లాకు మొండిచేయి చూపించారని విమర్శించారు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఈ జిల్లాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తిరుగుతున్నారని ప్రశ్నించారు. నిజామాబాద్‌కు అవుటర్ రింగ్ రోడ్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందూరు ప్రజలను మోసం చేస్తే వారే బుద్ధి చెబుతారన్నారు. దేవుళ్లను మోసం చేసిన వాడికి ప్రజలను మోసం చేయటం లెక్క కాదని నిజామాబాద్ బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావని కుండ బద్దలు కొట్టారు. ఇప్పటి వరకు నిజామాబాద్ నగరంలో 25 శాతం డ్రైనేజీ పనులు కూడా పూర్తి కాలేదన్నారు. రూ.162 కోట్లకు గాను కేవలం రూ. 10 కోట్ల నిధులు మాత్రమే యుడిసికి ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. 2039 వరకు రాహుల్ ప్రధాని కారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అంటే రాహుల్ ఇక ప్రధాని కాలేరని తెలంగాణ సీఎం చెప్పారు. తద్వారా ఇంకో పదేళ్లు దేశంలో బీజేపీ ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బదులు కోమటిరెడ్డి లాంటి జెన్యూన్ పర్సన్‌ని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్ కారిడార్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పట్టణాన్ని అప్ గ్రేడ్ చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్‌నే ప్రజలు నమ్మలేదని.. ఇక లేని ఫ్యూచర్ సిటీ అంటే నమ్ముతారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ చురకలు అంటించారు.

## ఇరాన్-అమెరికా యుద్ధానికి తెర?..

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాతో శాంతి చర్చల కోసం ఇరాన్ ఒక సవరించిన ప్రతిపాదనను పంపింది. ఇరు దేశాల మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ ద్వారా ఈ ప్రతిపాదనను వాషింగ్టన్‌కు చేరవేసినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో వెల్లడించింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో ఉంది. చర్చల్లో ప్రధాన మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ ఈ విషయాన్ని నివేదించింది. "మనకు ఎక్కువ సమయం లేదు" అని ఆ వర్గాలు వ్యాఖ్యానించినట్లు పేర్కొంది. శాంతి చర్చలు స్తంభించిన తరుణంలో ఇరుపక్షాలు తమ లక్ష్యాలను పదేపదే మార్చుకుంటున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. మరోవైపు అమెరికా పంపిన శాంతి ప్రతిపాదనకు తాము స్పందించామని ఇరాన్ నేడు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడి జరుగుతోందని తెలిపింది. అయితే, అమెరికా డిమాండ్లు మితిమీరి ఉన్నాయని ఇరాన్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. యుద్ధ నష్టపరిహారాన్ని చెల్లించకపోవడం, ఇరాన్ కేవలం ఒకే ఒక్క అణు కేంద్రాన్ని కలిగి ఉండాలనేవి అమెరికా ప్రధాన డిమాండ్లలో ఉన్నాయని ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి స్పందించారు. "మా ఆందోళనలను అమెరికా దృష్టికి తీసుకెళ్లాం. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు జరుగుతున్నాయి" అని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ప్రస్తుతానికి యుద్ధాన్ని ముగించడంపైనే తమ పూర్తి దృష్టి ఉందని, ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన సంకేతాలిచ్చారు.

**ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక** ఈ చర్చలు కొనసాగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిన్న ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "ఇరాన్‌కు సమయం మించిపోతోంది. వారు వేగంగా కదలాలి, లేదంటే ఏమీ మిగలదు. సమయం చాలా కీలకం!" అని తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే, ఫార్చ్యూన్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. "ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్ ఆరాటపడుతోంది. కానీ, వారు ఒక ఒప్పందం చేసుకుని, ఆ తర్వాత దానికి ఏమాత్రం సంబంధం లేని పత్రాలను పంపిస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు. ఇరాన్‌తో యుద్ధం ముగిసే వరకు వడ్డీ రేట్ల కోతపై నిర్ణయం కోసం వేచి ఉండాల్సి రావచ్చని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న శాంతి ప్రయత్నాలు ఫలించి, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయో లేదో వేచి చూడాలి.

## చంద్రబాబు కావలి పర్యటన

ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వరుసగా రెండో ఏడాది ఆర్థిక సాయం అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయనుంది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొని, మత్స్యకార కుటుంబాలతో ముఖాముఖి భేటీ కానున్నారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం, ముఖ్యమంత్రి ఉదయం 9:30 గంటలకు అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు కావలి మండలం తుమ్మలపెంట గ్రామానికి చేరుకుంటారు. ఉదయం 10:45 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 1:15 గంటలకు తుమ్మలపెంట గ్రామంలోని మత్స్యకార కుటుంబాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమవుతారు. వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు టీడీపీ శ్రేణులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ముగించుకుని సాయంత్రం 4:45 గంటలకు తిరిగి అమరావతికి పయనమవుతారు.

## పాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర పరిష్కారం

జైల్ నుంచి పెరోల్‌పై వచ్చే వారిపై కూడా నిఘా ఉంచుతున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపడతామని చెప్పారు. తిరుపతిలోని స్పెషల్ సబ్ జైల్లో హోంమంత్రి అనిత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సోమవారం ఉదయం సబ్ జైల్‌కు వెళ్లిన మంత్రి.. జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులను గురించి జైల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ.. ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకురావడం కోసమే జైళ్లు అని చెప్పుకొచ్చారు. తిరుపతిలోని స్పెషల్ సబ్ జైల్ విస్తీర్ణం తక్కువగా ఉందని.. ఖైదీల సంఖ్య 120 ఉండాల్సింది.. 140 మంది ఉన్నట్లుగా తెలిసిందన్నారు. సబ్ జైల్ ప్రస్తుత విస్తీర్ణం 70 సెంట్లుగా ఉన్నట్లు జైలు అధికారులు చెప్పారన్నారు. దీన్ని పెంచాలా.. లేక మరోచోట నిర్మాణం చేయాలా అనేది పరిశీలిస్తామని తెలిపారు. ఖైదీల భద్రత తమ బాధ్యత అని.. ఖైదీల్లో కూడా పరివర్తన రావాలని హోంమంత్రి అన్నారు. రాజాబ్ క్యాలెండర్ ద్వారా పోలీసు, ఫైర్, జైల్ శాఖల్లో ఖాళీలు భర్తీ చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. అంతుకుముందు తిరుమల శ్రీవారిని అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆమెకు స్వాగతం పలికిన టిటిడి అధికారులు దర్శనం చేయించి, శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. వేదాశీర్వచనం చేశారు.

## బుల్లెట్ వేగంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ

మోటార్ సైకిల్ తయారీ యూనిట్‌కు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలను కల్పించటంపై ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాళ్లకుప్పం, వానల్లూరు గ్రామాల వద్ద రూ.2500 కోట్ల పెట్టుబడితో రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి 18 నెలల్లోనే ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని సీఎం పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ తయారీ యూనిట్‌లో అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన తయారీ ఎ÷-లాంట్‌తో పాటు టెస్టింగ్ ట్రాక్, పరిశోధనా కేంద్రం, వెండార్ పార్క్ ఎకోసిస్టమ్ కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో ఆటోమొబైల్ రంగానికి కొత్త ఊపు రానుందని భావిస్తున్నారు. ఈ ఎ÷-లాంట్ ద్వారా ఏడాదికి సుమారు 9 లక్షల మోటార్ సైకిళ్లు ఉత్పత్తి చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అలాగే ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్ త్వరలో 'ఫ్లైయింగ్ ఫ్లీ అ6' పేరుతో ఎలక్ట్రిక్ వేరియంట్ మోడల్‌ను కూడా మార్కెట్‌లోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కూడా ఏపీ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు.

## దేశంలో చమురు కొరత లేదు
## మరోమారు పుకార్లను ఖండించిన కేంద్రం

భారత్‌లో కేవలం తొమ్మిదిన్నర రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉన్నాయంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. దేశంలో చమురు కొరత అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కొందరు ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని, వీటిని ప్రజలెవరూ నమ్మవద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ (ఖఎః ఈజీఇబి అఠఇఛీ) విభాగం స్పష్టం చేసింది. అమెరికా మినహాయింపు గడువు ముగిసినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. 'రష్యా చమురుపై అమెరికా ఆంక్షల సమయంలో కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలు సడలించినపుడూ కొనుగోళ్లు చేశాం. ఇకపై కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురును ఏ దేశం నుంచి కొనాలనే నిర్ణయం పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు ఉన్నా, లేకపోయినా మన కొనుగోళ్లు కొనసాగుతాయి' అని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ స్పష్టం చేశారు. సరఫరా లోటు లేకుండా దేశ అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సుజాత శర్మ తెలిపార. ప్రస్తుతం దేశంలో ముడి చమురు కొరత లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రష్యా చమురుపై ఆమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఆ గడువు మే 17వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా ఆగిపోతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం స్పష్టతనిచ్చింది.

## కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాద ఘటనతో పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఎ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్,్గ÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

## ఇమ్రాన్ పదవీచ్యుతిలో అమెరికా పాత్ర?

ప్రపంచ దేశాలను అల్లకల్లోలంలోకి నెట్టడం అమెరికా నిత్యం చేస్తూనే ఉంటుంది. తన పట్టును కొనసాగించేందుకు అమెరికా చేయని పనులు లేవు. దానికి సలాం అనకుంటే ఆయా దేశాలను అతలాకుతలం చేస్తుంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు ఇలా విలవిల్లాడినవే. మనదేశంలోనూ వేలుపెట్టపోయి చేతులు కాల్చుకుందని చెబుతారు. తాజాగా పాక్‌లోనూ ఇలాంటి చర్యలకు దిగినట్లు తాజా వార్తలు రుజువు చేస్తున్నారు. పాక్ ప్రధాని పదవి నుంచి ఇమ్రాన్ ఖాన్‌ను తొలగించడం వెనుక అమెరికా హస్తం ఉందని వెల్లడించే రహస్య దౌత్య సమాచారం తాజాగా లీక్ అయ్యింది.

## సంక్షోభాల సృష్టికర్తలు...
## మన పాలకులు !

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్త చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతినిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షోభంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమీరిన ఖర్చులతో రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళు తుంటారు. ఇలా అప్పులు కావడానికి పాలకులు తీరు కారణం. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినా సంక్షేమ పథకాలతో వారిని నిర్వీర్యులను చేస్తున్నారు. రూపాయికే కిలో బియ్యం, ఉచిత సిలిండర్, ఉచిత కరెంట్, ఉచితంగా చీరలువంటి సంక్షేమ పథకాల అవసరమా అని ఆలోచించడం లేదు. ఉత్పాదక సాధించి, ప్రజలను స్వయం సమృద్ధి వైపు నడిపించాల్సింది .

# నిరాదరణకు గురవుతున్న చేతి వృత్తిదారులు





## సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**బద్వేల్ మే 18నంది పత్రిక :** ఒకనాటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాదులుగా నిలబడ్డ చేతివృత్తులు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం నిరాదరణకు గురై తీవ్ర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సోమవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ బద్వేల్ ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డమాను వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ...... సంపదకు సృష్టికర్తలుగా ఉన్న చేతివృత్తులు నేడు కార్పొరేట్ సంస్థల చేతిలో కకావికలై వలసలు బాట పట్టిన ప్రాంతాలకు సుదూర దేశాలకు పోవుచున్నారని ఆదుకోవాల్సిన పాలకులు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారని జనాభాలో అధిక శాతం ఉన్న చేతి వృత్తుదారులు పూర్తిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ వాటికి నిధులు ఇచ్చి వృత్తిదారుల సంక్షేమానికి పాటుపడడం లేదని కార్పొరేషన్లు అలంకారప్రాయంగా మాత్రమే తయారయ్యాయి బీసీ కార్పొరేషన్ ఆఫీస్ కి వెళ్లి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి వారి అనుయాయులకు మాత్రమే ఇస్తున్నారని ఇది సరైన విధానం కాదన్నారు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వారికే ప్రభుత్వ రుణాలు మంజూరు చేస్తే మరి నిజమైన లబ్ధిదారుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు అందుకే ఆదరణ పథకంలో దరఖాస్తు చేసుకుని ప్రతి చేతి వృత్తిదారునికి ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేసి 90% సబ్సిడీతో వ్యక్తిగత పూచికతతో ఇవ్వాలని అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన ప్రతి వృత్తిదారుడికి పింఛన్ మంజూరు చేయాలని వారు కోరారు అంతేకాకుండా వృత్తిపైన ఆధారపడిన కుటుంబాలకి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలన్నారు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నప్పటికీ వృత్తిదారుల కోసం నిధులు కేటాయించడం లేదని ఈ చేతి వృత్తిదారులకు ప్రత్యేక గ్రాండ్ కేటాయించాలన్నారు చేతులు దారులు తయారు చేసే ఉత్పత్తుల పైన అమ్ముకోవడానికి మార్కెట్ ఏర్పాటు చేయాలని వారు కోరారు ఈ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చొరవ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా సహాయ కార్యదర్శిలు పి వి రమణ ఇమ్మానియేల్, చేతి వృత్తుదారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి పొంగూరునాగరాజు, పార్టీ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ నాయకులు సుబ్బరాయుడు రామయ్య చెన్నయ్య ( రజక వృత్తిదారుల సంఘం ) తిరుమల కొండయ్య( నాయి బ్రాహ్మణ ) వంశ రాజుల సంఘం నాయకులు శివప్రసాద్ కొండయ్య పెంచలయ్య పూసల వృత్తుదారుల సంఘం నాయకులు నాగరాజు లక్ష్మి వడ్డెర సంఘం నాయకురాలు వెంకటమ్మ నాయకులు శివ,సీనయ్య విష్ణు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# రావు బహదూర్ బీపీ శేషారెడ్డి విగ్రహ ఆవిష్కరణ.



**బేతంచెర్ల మే18 ( నందిపత్రిక ).** డోన్ మాజీ ఎమ్మెల్యే రావు బహదూర్ బీ.పీ. శేషారెడ్డి 141వ జయంతి సందర్భంగా నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం 19-05-2026 మంగళవారం సాయంత్రం 5:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు వైసిపి ముఖ్య నాయకులు తెలిపారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బుగ్గన సంజీవరెడ్డిలు, డోన్ మాజీ ఎంఎల్ఎ రావు బహదూర్ బీపీ.శేషారెడ్డి విగ్రహంను ఆవిష్కరిస్తారు.అనంతరం శేషారెడ్డి హై స్కూల్లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న, ఓపన్ జిమ్మును పరిశీలిస్తారు.కావున ఈ కార్యక్రమానికి బేతంచెర్ల మండల మరియు గ్రామ ప్రజలు, బుగ్గన అభిమానులు, శేషారెడ్డి హైస్కూల్ పూర్వ విద్యార్థులు, పెద్ద ఎత్తున తరలి వచ్చి, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా, బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు బుగ్గన చంద్రా రెడ్డి, బాబురెడ్డి,రామచంద్రుడు,మురళీకృష్ణ,ఖాజా హుసేన్, ముర్తుజావలి,పి.జాకీర్ హుసేన్ లు కోరారు.అధిక సంఖ్యలో బేతంచెర్ల పట్టణ మరియు మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ను విజయ వంతం చేయాలని తెలిపారు.

## నంద్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రవేశములకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం.

**నంద్యాల సిటీ బ్యూరో మే 18 ( నంది పత్రిక )** నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో (ప్రభుత్వ ఐ.టి.ఐ. నంద్యాల) ప్రవేశములకు ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటిఐ లో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు మే 15 వ తేది నుండి జూన్ 30 వ తేది రాత్రి 11:59 గంటల వరకు ఱఋుఎఅంంఅశీఅం.ఖజూ.స్త్రశీఙ.ఱఅ/ఱఅ అను వెబ్‌సైట్ లో ధరఖాస్తు చేసుకోగలరు. వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జూలై 02 వ తేది సాయంత్రం 5:00 గంటల లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు జూలై 08 వ తేది నుండి జూలై 15 వ తేది తేదిలలో డోన్ ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్ నకు విద్యార్థులు తమ ఓరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఐ.టి.ఐ. విద్యార్హతతో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ మరియు ప్రవేట్ సంస్థల యందు అనేక ఉద్యోగ అవకాశాలు కలవు. 10 వ తరగతి పాస్ & ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

ఒక సంవత్సరం కోర్సులు

1.మెకానిక్ డీజిల్ 2.వెల్డర్

రెండు సంవత్సరాల కోర్సులు

1. డ్రాఫ్ట్స్ మెన్ సివిల్ 2. ఎలక్ట్రీషియన్ 3. ఫిట్టర్ 4. రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్

**అడ్రెస్స్ :** న్యూ పెట్రోల్ బంక్ ఏదురుగా,
ఖజ రోడ్ నూనెపల్లి నంద్యాల. ప్రిన్సిపాల్‌ప్రభుత్వ ఐ.టి.ఐ. నంద్యాల
9866022452, 9030657957, 9666712370, 9581255243.

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపును ఖండిస్తూ నంద్యాలలో భారీ శాంతియుత ర్యాలీ...వైసీపీ






**నంద్యాల సిటీ బ్యూరో మే 18 ( నంది పత్రిక )**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం...పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా వైసిపి శ్రేణులు సమరశంఖం పూరించాయి. నంద్యాల జిల్లాలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో భారీ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.ఎన్నికల సమయంలో ఇంధన ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక ప్రజలపై అదనపు భారాన్ని మోపడాన్ని వైసిపి తీవ్రంగా ఖండించింది. నంద్యాల నూనెపల్లె ఉదయానంద రెసిడెన్సి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ శాంతియుత నిరసన ర్యాలీ సాగింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, వైసిపి సిఇసి సభ్యులు పీపీ నాగిరెడ్డితో పాటు ముఖ్య నేతలు, కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న పి జి ఆర్ ఎస్ (గ్రా+=గా) లో డిఆర్ఓ రాము నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో తామే అధికారంలో ఉన్నామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. పెరిగిన ధరల నియంత్రణపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై 31 శాతం వ్యాట్ (వాయి) భారాన్ని మోపుతోందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రోడ్ డెవలప్మెంట్ టాక్స్ పేరుతో రకరకాల పన్నులు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం కేవలం రాష్ట్ర ఖజానా నింపుకోవడానికే తప్ప.. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కాదని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి అదనపు సుంకాన్ని తగ్గించాలని, రూపాయి భారం కూడా లేకుండా ప్రజలకు ఉపశమనం కలిగించాలని" వైసిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో... మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డా. శశికళ రెడ్డి, కల్లూరి రామ లింగా రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు విజయ శేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసిపి నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవ నగర్ భాష, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్ రవికుమార్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి శంకర్ నాయక్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు వైసిపి మాజీ కౌన్సిలర్లు మండల స్థాయి నాయకులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానమందు ధార్మిక కార్యక్రమాలు



**ఆదోని. మే 18 . (నంది పత్రిక ):**తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ఆదోని పట్టణం, వసంత టాకీస్ సమీపంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానంనందు ఈ నెల 19వ తేదీ మంగళవారం నుండి 22వ తేదీ శుక్రవారం వరకు ధార్మిక కార్యక్రమాలు ప్రతిరోజు సాయంత్రం 6-00 గంటలకు ఏర్పాటు చేసినట్లు ఇందులో భాగంగా ప్రతిరోజు ఇస్కాన్ ధర్మప్రచారకులు నిత్యతృప్తదాస్ చే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు మహేంద్రకర్ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు జె. ఈశ్వరరావు, కార్యదర్శి జవేల్కర్ బాబురావు, సంయుక్త కార్యదర్శి జె. వెంకటేశ్వరరావు, కోశాధికారి పతంగి నరసింగరావు, వడే రఘు, సూత్రవే ఆనంద్, సరోదే వెంకోబరావు, ఆదోని తితిదే కళ్యాణ మండపం సిబ్బంది చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్ కేబుల్ టీవీ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తాం-మనీష్ రెడ్డి

**నంద్యాల సిటీ బ్యూరో, మే 17 (నంది పత్రిక ):** ఎమ్మార్ కేబుల్ టీవీ ని పట్టణంలో మరింత విస్తరింపజేసి కస్టమర్లకు మెరుగైన సేవలందిస్తామని ఎంఆర్ కేబుల్ టీవీ మేనేజింగ్ పార్టనర్ తాతిరెడ్డి మనీష్ రెడ్డి పేర్కొన్నారు. కేబుల్ టీవీ విస్తరణతో పాటు ఆపరేటర్లకు కూడా ఉత్తమ సేవలందిస్తామని ఆయన చెప్పారు. పట్టణంలోని కార్యాలయంలో తాతిరెడ్డి తులసి రెడ్డి అధ్యక్షతన ఎమ్మార్ కేబుల్ టీవీ ఆపరేటర్ల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కేబుల్ టీవీ అభివృద్ధిపై ఆపరేటర్లతో మనీష్ చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేబుల్ టీవీ విస్తరణతోపాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి కస్టమర్లకు మరిన్ని సేవలు అందుబాటులోకి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో ఎమ్మార్ కేబుల్ టీవీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## 'అమ్మ' క్యాంటీన్లను ఆధునీకీకరించాలని సీఎం విజయ్ ఆదేశాలు

అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన 'అమ్మ క్యాంటీన్ల'ను రాష్ట్రవ్యాప్తంగా ఆధునికీకరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సోమవారం ఆదేశించారు. క్యాంటీన్ల మౌలిక సదుపాయాలను, ఆహార పదార్థాల నాణ్యతను పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ క్యాంటీన్లలో ఆహార నాణ్యత, రుచి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని ముఖ్యమంత్రి దృష్టికి వచ్చింది.

దీంతో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్యాంటీన్ల వద్ద సౌకర్యాలు, సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. కొత్త వంట పాత్రలు, సామాగ్రి అందించాలని అన్నారు. ప్రజలకు రుచికరమైన భోజనం అందేలా చూడాలని సూచించారు. ఈ అమ్మ క్యాంటీన్లు జయలలిత హయాంలో ఏర్పాటయ్యాయి. మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలచే ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే జయలలిత పుట్టినరోజున, 2013 ఫిబ్రవరి 24న ఈ క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. మొదట చెన్నైలో ప్రారంభమైన ఈ క్యాంటీన్లను అనంతరం పట్టణాలు, నగరాలకు విస్తరించారు. 2021లో డీఎంకే అధికారంలోకి వచ్చాక మరో 200 క్యాంటీన్లను ప్రారంభించింది. ఇప్పుడు విజయ్ అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. గ్రేటర్ చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 383 అమ్మ క్యాంటీన్లు ఉండగా, స్థానిక సంస్థల పరిధిలో 237 క్యాంటీన్ల ద్వారా పేదలకు తక్కువ ధరకు భోజనం అందిస్తున్నారు. రూపాయికే ఇడ్లీ, రూ.3కు పొంగలి, రూ.5కి భోజనం అందిస్తున్నారు.



## వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి, నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి సిపిఐ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందాలన్నా వలసలు నివారించాలన్న వేదావతి ప్రాజెక్టు నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ (గ్రా+=వా) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ సిరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అంజి బాబు, బి కే యం యు జిల్లా గౌరవాధ్యక్షులు కె భూపేష్ ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల రామాంజనేయులు, సిపిఐ ఆలూరు మండల కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గం నిత్యం కరువు కాటకాలకు నిలయంగా వలసలు సర్వసాధారణంగా తయారైందన్నారు తాగునీటికి కూడా తుంగభద్ర దిగువ కాలువపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు గుళ్యం గ్రామం దగ్గర వేదావతి నదిపై 8 టీఎంసీ సామర్థ్యంతో వేదావతి ప్రాజెక్టు నిర్మాణం చేస్తే ఆలూరు నియోజకవర్గం లోని 80 వేల ఎకరాలకు సాగునీరు , అనేక గ్రామాలకు త్రాగునీరు అందించవచ్చని ఉద్దేశంతో ఏడు సంవత్సరాల రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి , మెగా కన్ స్ట్రెక్షన్ కంపెనీకి నిర్మాణ పనులు అప్పగించిందని దాదాపు 100 కోట్ల కు పైగా నిర్మాణ పనులు జరిగిన తర్వాత బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్ట్ కంపెనీ అర్ధాంతరంగా పనులు నిలిపివేసి వెళ్లిపోయారని దీనివలన ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తయితదో నియోజకవర్గ ప్రజల దాహార్తి ఎప్పుడు తీరుతదో ఆందోళనలో ప్రజలు ఉన్నారని, ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కావాలన్నా ఆలూరు నియోజకవర్గం ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగిపోవాలన్న నియోజకవర్గానికి సాగు తాగునీరు అంది నియోజకవర్గ అభివృద్ధి కావాలన్నా వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని తక్షణమే నిధుల కేటాయించి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## వ్యవసాయ, ఉద్యాన మరియు మత్స్య విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్ ఛాన్సర్లను నియమించండి:: సిపిఐ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన మరియు మత్స్య విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్ చానల్లో నియమించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ...... జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాదం , మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ విద్యా పరిశోధన విస్తరణ సేవలు పశుసంపద అభివృద్ధి ఉద్యానవన పురోగతి మత్స్య సంపద వృద్ధి , గ్రామీణ నవ కల్పనా మరియు ఆహార భద్రత బలోపేతం చేయడమే వ్యవసాయ పశువైద్య ఉద్యాన మత్స్య విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సమర్థవంతమైన విద్య మరియు పరిపాలన నాయకత్వం పై ఆధారపడి ఉండే వేలాది మంది విద్యార్థులు పరిశోధకులు శాస్త్రవేత్తలు రైతులు భాగస్వాములకు ఇవి సేవలందిస్తాయి. ప్రస్తుతం వైస్ చానల్ కార్యాలయంలో ఇన్చార్జి తాత ఏర్పాట్లు లేదా ఖాళీలు దీర్ఘకాలంగా కొనసాగడం వలన విద్యా పరిపాలన, విధాన నిర్ణయాలు నియామకాలు పదోన్నతులు ప్రక్రియలు పరిశోధనా సమన్వయం మరియు నిధుల సమీకరణ కార్యక్రమాలకు అక్రిడేసియన్ సహకారాలు సమస్త గత అభివృద్ధి విద్యార్థుల సంక్షేమం రైతు ఆధారిత కార్యక్రమాల సకాల అమలు తదితర అంశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందువల్లగా రాష్ట్రంలో ఉన్నత విద్యా శాస్త్రీయ పరిశోధన వ్యవసాయ సమాజం గ్రామీణ అభివృద్ధి యొక్క విస్తృత ప్రయోజనాల దృష్ట్యా విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్ చానల్ నియామకం ఎంతో అవసరం ఉంది అని అన్నారాయన. కావున రాష్ట్రంలోని వ్యవసాయ పశు వైద్య ఉద్యాన మత్స్య విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్ చానల్లో నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునిప్ప, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి రాముడు, గౌడు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి మనసు జీవితానికినికి మార్గదర్శి



**నంది పత్రిక**:మనిషి మనసుఆలోచనల పుట్ట ఒక ఆలోచన తర్వాత మరొక ఆలోచన పుట్టుకొస్తుంది.ఆలోచనలు పరస్పరం పోటీ పడుతాయిఆలోచనలు ప్రత్యామ్నాయాలు మనస ప్రపంచంఒక అంతు చిక్కని అద్భుతంక్షణాల్లో ఆకాశ మంత ఎత్తుకుఎగురుతుంది అగాధమంతలోతుకుజారిపోతుందికంటికి కనిపించదుఆలోచనల అలలతో నిరంతరం సాగే యుద్ధంరెక్కలు లేకపోయినవిశ్వమంతా ఎగురుతుంది.సంకెళ్లు వేసిన ఊహలలోకంలో విహరిస్తోందిఒక్కో సారి ప్రశాంతమైన సరోవరంమరోసారి ఉప్పెన లాగ విరుచుకు పడుతుందినిజాలను దాచి అబద్ధాల ముసుగు వేస్తుంది.మనిషిలో కోపాన్ని పెంచేదిమనసేమనిషిలో ప్రేమనుపగనుప్రతీకారాన్ని కక్ష కాఠిన్యత కలహాల కల్లోలాలను సృష్టించేదిమనసే మమకారపు బంధాలను పెన వేసేది మనసేబంధాలను అనుబంధాలను తెంపేది మనసే యుద్ధాలను సృష్టించేది.యుద్ధాలనుఆపేతంత్రం మనసేవిధ్వంసాన్ని సృష్టించేది అభివృద్ధికిదిక్సూచిమనసే అహంకారపు గోడలునిర్మించేది మనసే కుల మతాల మధ్య సమరసతకు వారధి మనసే మనసును గెలిస్తేలోకాన్నే గెలుస్తాం.మనోనిగ్రహం మానవ మనుగడకుగొప్పఆయుధంనిర్మలమైన మనసునీతి నిజాయితీలకు నెలవుప్రశాంతమైన మనసు మానవాభివృద్ధికి మదుపు మనోల్లాసం మానవతేజస్సుకు మణిహారం మనసున్న మనసులుగా ఎదుగుదాం.మానవతాపరిమళాలను లోకమంతాచాటుదాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం.

## చేతి వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలి



**నంద్యాల ప్రతినిధి. మే 18 . (నంది పత్రిక ):**రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ,62 కులవృత్తుల కార్పొరేషన్లు ఏర్పాటుచేసినా చేతివృత్తి దారులకు, పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాలనిరాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చేతివృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు చేతి వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేతివృత్తుదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలోని ఏవో సువర్ణలక్ష్మి కి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నర్సింహులు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుదారుల సమాఖ్య నాయకులు లక్ష్మణ్ ప్రసాద్ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు చేతి వృత్తిదారులకు తక్షణమే వృత్తుల కార్పొరేషన్ల ద్వారా "ఆదరణ" పథకం కింద ప్రతి చేతి వృత్తిదారునికి 5లక్షల రూపాయలకు తగ్గకుండా 90% శాతం సబ్సిడీతో స్వంత పూచీకత్తుతో రుణాలు ఇవ్వాలని

50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తి దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం పట్టణాల్లో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని చేతి వృత్తిదారులు తయారు చేసిన ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ సౌకర్యం కల్పించాలని చేతి వృత్తి దారులకు 200 యూనిట్లు ఉచిత కరెంట్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# బుడ్డాను టార్గెట్ చేస్తూ శిల్పా విమర్శలు






**పెట్రోల్ డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ నిరసన**

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, మాజీ శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి విమర్శలు గుప్పించారు. బుడ్డా పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని ఘాటుగా రాజకీయ విమర్శలు చేశారు.**

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 18 :** రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం కూలిపోయే సమయం ఆసన్నమైందని శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి జోస్యం చెప్పారు . పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సోమవారం బండి ఆత్మకూరులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక బస్టాండులో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి శిల్పా పూలమాలవేసి నివాళులర్పించారు. తర్వాత ఎడ్ల బండి పై ఊరేగుతూ, బండి ఆత్మకూరు వెలుగోడు మండలాల నుండి తరలి వచ్చిన కార్యకర్తలతో మోటార్ సైకిళ్ల ర్యాలీని నిర్వహించారు. నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని చేరుకున్న శిల్పా ప్రసంగించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలు ఒకవైపు అల్లాడిపోతూ ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ప్రజలను కాలినడకన ప్రయాణం చేయండి, సైకిల్ ఎక్కి తిరగండి, మోటార్ సైకిల్ వాడ వద్దంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. మరోవైపు చంద్రబాబు 20 వాహనాలు పెట్టుకుని తిరుగుతున్నారని,కుమారుడు 10 వాహనాల్లో తిరుగుతున్నారని మంత్రులు విదేశీ యాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గిస్తామని చెప్పారని, ఈ విషయాన్ని టిడిపి మ్యానిఫెస్టోలో చేర్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత వీటన్నిటిని తుంగలో తొక్కారని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం వల్ల ప్రతి ఏటా సామాన్యులపై 3300 కోట్ల రూపాయల భారం పడుతూ ఉందని అన్నారు. దీనివల్ల రవాణా రంగం కుదేలైపోయిందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన ప్రభుత్వం త్వరలో కూలిపోతుందని అన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పిన నాయకులు గ్యాస్, డీజిల్, కరెంటు ధరలను పెంచడమే సంపద సృష్టించడమా అని ప్రశ్నించారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలన్నీ నిలిపివేశారు. రాష్ట్రములో అవినీతి, అత్యాచార,ఆటవిక పాలన సాగుతూ ఉందని విమర్శించారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బుడ్డా ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని శిల్పా విమర్శించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బియ్యం అక్రమ రవాణా జరుగుతూ ఉందని, ఈ విషయంలో రెవెన్యూ శాఖ అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారని ఆరోపించారు. రెవెన్యూ శాఖ అధికారులను కూడా ప్రజా క్షేత్రంలో నిలబెడతామని హెచ్చరించారు. బియ్యం అక్రమ రవాణాపై పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లిన పట్టించుకోలేదని, నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని శిల్పా విమర్శించారు. గ్రామాలలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా మద్యం దుకాణాలు వెలిశాయని, కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తే బెల్ట్ షాపులను ఎత్తివేస్తామని చెప్పిన పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు బహిరంగంగా ఏర్పాటు చేసి అమ్ముతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బెల్ట్ షాపుల నిర్వహణకు బుడ్డా కు టాక్స్ కట్టాలని, ప్రతి బ్రాందీ షాపులో ప్రతినెల బుడ్డా ట్యాక్స్ పేరుతో లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, లేఅవుట్ పంచాయతీలకు బుడ్డా ట్యాక్స్ కట్టాల్సి వస్తుందని, ఇసుక టన్నుకు 200 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. శ్రీశైలం దేవస్థానంలో వారంలో శని,ఆది సోమవారాలు అభిషేకాలను నిలిపివేసి ఈ మూడు రోజులు ఎమ్మెల్యే వారాలుగా మార్చారని అన్నారు. దీనివల్ల దేవస్థానానికి ప్రతినెల రెండు కోట్ల నష్టం వస్తుందని అన్నారు. ఎమ్మెల్యే కు సంబంధించిన వ్యక్తులు చెప్పిన వారికి దేవస్థానంలో అభిషేకాలు చేస్తున్నారని శిల్పా పేర్కొన్నారు. టెండర్ల విషయంలోనూ పెత్తనాలు చేస్తున్నారని, టెండర్లలో లెస్ వేసిన వారికి టెండర్లు ఇవ్వాలని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో బుడ్డా దుర్మార్గమైన పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని అన్నారు. అటవీ అధికారులను బెదిరించడం, చెక్ పోస్ట్ నిర్వాహకులపై దౌర్జన్యం చేయడం బుడ్డా కు అలవాటుగా మారిందని అన్నారు. ప్రతి డిపార్ట్మెంట్ లోనూ బుడ్డా పేరుట ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. యూరియా కొరత కారణంగా రైతులు అల్లాడిపోతుంటే, గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు చెబితేనే యూరియా పంపిణీ జరుగుతూ ఉందని అన్నారు. టిడిపి నాయకుల అండ చూసుకొని అధికారులలో కూడా విచ్చలవిడితనం అధికం అయిపోయిందని శిల్పా ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పాలనలో అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని తహసిల్దార్ పద్మావతమ్మకు శిల్పా చక్రపాణి రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజంరెడ్డి సుజాతమ్మ, మండల పరిషత్ అధ్యక్షులు సంజీవరెడ్డి తోపాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు ముగింపు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 18** : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని శిల్పానగర్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్న సమస్యకు మూడు రోజుల్లోనే ముగింపు పలికారు. శిల్పా నగర్ లో గతంలో ఒక బోరు ఏర్పాటు చేసి ఉండగా బోరులో నీరు కలుషితం కావడం వల్ల, వైద్యశాఖ అధికారుల సూచన మేరకు ఆ బోరును శాశ్వతంగా మూయించి వేశారు. అదే ప్రాంతంలో అదనంగా రెండు నెలల క్రితం మరో బోరు వేయడం జరిగింది. బోరు అయితే వేశారు కానీ, బోరుకు హ్యాండిల్ ను ఏర్పాటు చేయడంలో మరిచిపోయారు. ఈనెల 16న నారాయణపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ అన్నం పురుషోత్తం శిల్పానగర్ను సందర్శించిన పరిస్థితులలో కాలనీవాసులు ఈ సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై వెంటనే గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు లక్ష్మి నరసింహాతో మాట్లాడి సోమ వారం బోరుకు హ్యాండిల్ ని ఏర్పాటు చేశారు. శిల్పా నగర్ లో బోరు ద్వారా నీళు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కాలంలో స్పందించిన అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేతి వృత్తిదారులను అన్ని రకాలుగా ఆదుకోండి

## చేతివృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి ఎం కారన్న



**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చేతి వృత్తిదారులని అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పినటువంటి వాగ్దానాల్ని విస్మరిస్తున్నాడని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం కారన్న సిపిఐ కర్నూలు సిటీ సెక్రెటరీ పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చేతి వృత్తిదారులకు 50 సంవత్సరములు నిండిన ప్రతి వృత్తిదారునికి పింఛన్ మంజూరు చేస్తానని ప్రతి వృత్తిదారునికి 200 యూనిట్లు కరెంటు ఉచితం కల్పించాలని వృత్తిదారునికి గ్రామాల్లో మూడు సెంట్లు స్థలము అలాగే పట్టణాల్లో రెండు సెంట్లు స్థలము ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ప్రతి చేతి వృత్తిదారునికి ఆదరణ పథకం కింద ఐదు లక్షల రూపాయలు 90% సబ్సిడీతో సొంత పూచకత్తుతో వృత్తిదారులకి అందజేస్తానని ఎన్నికల హామీలు ఎన్నో వాగ్దానాలు చేసినటువంటి వృత్తిదారుల్ని ఆదుకోకున్నట్లు ఉంటే చేతి వృత్తిదారుల సమాఖ్య చైతన్యం పరిస్థితి రాబోయే రోజుల్లో పెద్ద ఉద్యమం చేపడతామని ఆయన డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా టౌన్ నాయకులు బీసన్న మద్దిలేటి ఎర్రగుడి రామాంజనేయులు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శీను శివ తదితరులు పాల్గొనడం జరిగినది.

# విద్య"తోనే పేదరిక నిర్మూలన

**పేద మైనారిటీ విద్యార్థులకు**

**కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్య**

**ప్రతిభావంతులను గుర్తించేందుకు**

**నిర్వహించిన ప్రవేశ పరీక్ష సక్సెస్**

**రాష్ట్రవ్యాప్తంగా 6605 మంది హాజరు**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**అమరావతి, మే 18. నంది పత్రిక:** విద్యతోనే యువత తాము అనుకున్న ఉన్నత స్థాయి లకు ఎదగగలుగుతారని, తద్వారా సమాజాభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం కావాలని, విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు ద్వారా ఉచిత కార్పొరేట్ ఇంటర్ విద్య కోసం ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించేందుకు నిర్వహించిన లితాలీమ్ ఏ హునర్" ప్రవేశ పరీక్ష విజయవంతమైనట్లు సోమవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాలలో 27 కేంద్రాలలో ప్రవేశ పరీక్షను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. కార్పొరేట్ కళాశాలలో ఉచిత ఇంటర్ రెసిడెన్షియల్ విద్య కోసం వక్ఫ్ బోర్డు ద్వారా అర్హులైన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 7392 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రవేశ పరీక్షకు 6605 మంది హాజరయ్యారని,787 మంది హాజరు కాలేదని, 89.35% హాజరు నమోదైనట్లు మంత్రి తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరైన వారిలో బాలికల శాతం ఎక్కువగా ఉన్నారన్నారు. పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత విద్య అభ్యసించేందుకు బలమైన పునాదులు వేయుటకు ఇంటర్మీడియేట్ విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇందు కోసం "తాలీమ్ ఏ హునర్" పథకం ద్వారా విద్యార్థులను ఎంపిక చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహణ కు శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఈ పథకానికి మైనారిటీ వర్గాలతో పాటు అన్ని వైపుల నుండి ప్రభుత్వానికి, వక్ఫ్ బోర్డుకు, ముఖ్యమంత్రికి ప్రశంసల వెల్లువలు వచ్చాయన్నారు. "తాలీమ్ ఏ హునర్ "పరీక్ష సజావుగా నిర్వహించినందుకు ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, మైనారిటీ శాఖ అధికారులు, సిబ్బందికి, ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందికి, విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో

# "ప్లాస్టిక్ రహిత" భోజన కార్యక్రమానికి శ్రీకారం





## స్టీల్ ప్లేట్లు, గ్లాసులతో పర్యావరణ హిత చర్యలు చేపట్టిన జిల్లా పరిపాలన "ప్లాస్టిక్ రహిత నంద్యాల" లక్ష్యానికి ప్రజలందరి సహకారం అవసరం : జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, మే 18( నంది పత్రిక):-** నంద్యాల జిల్లాను "ప్లాస్టిక్ రహిత జిల్లా"గా తీర్చిదిద్దడంలో ప్రజాలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే)"కు హాజరయ్యే ప్రజల కోసం "ప్లాస్టిక్ రహిత" లంచ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన దిశగా నంద్యాల జిల్లా పరిపాలన పలు చర్యలు చేపడుతోందన్నారు. "ప్లాస్టిక్ రహిత నంద్యాల" లక్ష్య సాధనలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇందులో భాగంగానే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 400 నుండి 450 మంది ప్రజలు తమ సమస్యలను వినిపించేందుకు కలెక్టరేట్‌కు వస్తున్నారని తెలిపారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ ఏర్పాటు చేయడంతో పాటు, వారి సమస్యలను శ్రద్ధగా స్వీకరించి సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రజలకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ, కాశీనాయన ఆశ్రమం మరియు నంద్యాల మున్సిపాలిటీ సంయుక్తంగా సహకరిస్తున్నాయని వివరించారు. ప్రతి సోమవారం సుమారు 450 మందికి భోజనాలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు విస్తరాకులపై సన్నని ప్లాస్టిక్ పొర ఉన్న పాత్రల్లో భోజనం వడ్డించేవారని, అయితే పర్యావరణ హిత చర్యల్లో భాగంగా ఇకపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ సహకారంతో 400 స్టీల్ ప్లేట్లు, 400 స్టీల్ గ్లాసులను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇదే సమయంలో సాధారణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ పరిధిలో "స్టీల్ ప్లేట్స్ & స్టీల్ గ్లాసెస్ బ్యాంక్" ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, సామూహిక కార్యక్రమాల కోసం ప్రజలు నామమాత్రపు అద్దె చెల్లించి ఈ స్టీల్ పాత్రలను వినియోగించుకోవచ్చన్నారు.

ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు, సామాజిక సంస్థలు, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించాలని, నంద్యాల జిల్లాను "ప్లాస్టిక్ రహిత జిల్లా"గా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ధరఖాస్తును పరిష్కరిస్తాం

### - తహసిల్దార్ ఉమారాణి

**కొత్తపల్లి - నంది పత్రిక:** అధికారుల దృష్టికి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిష్కరిస్తామని తహాసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నిర్వహించారు. ఇందులో భాగంగానే నలుగు రైతుల నుంచి భూముల రీ సర్వేకోసం ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధకిరాలకు ఆదేశించారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే అధికరాలకు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. '

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**కొత్తపల్లి - నంది పత్రిక:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు వెంకటస్వామి, సురేంద్ర సింగ్, పీఈటీ కిరణ్ కుమార్ లు హెచ్ఎం సుబ్బారాయుడు ఆధ్వర్యంలో సోమవారం గోకవరం గ్రామంలో బడిపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై, అందులోని ఉపాధ్యాయులు, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఇందులోనే ఇతర ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే సుమారు 18 విద్యార్తులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులచే ఒప్పించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో అనుభావజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాభోదన ఉంటుందని చెప్పారు.

# "బడి పిలుస్తోంది"ను ఉద్యమంలా నిర్వహించాలి

## అక్రమ ప్రైవేట్ స్కూళ్లపై కఠిన చర్యలు - నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్‌కు హెచ్చరిక ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల చేరికలే లక్ష్యం - బడిబాటలో ప్రత్యేక అధికారుల ఫీల్డ్ విజిట్స్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మే 18(నంది పత్రిక):-** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను భారీ స్థాయిలో పెంచేందుకు చేపడుతున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం బడి పిలుస్తోంది కార్యక్రమం పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి చేరికలను పెంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు మంగళవారం అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు తమ మండలాల్లో, మున్సిపల్ ప్రత్యేక అధికారులు ఆయా మున్సిపాలిటీల్లో, ఆర్డీవోలు తమ నియోజకవర్గ పరిధిలో ప్రత్యక్షంగా పర్యటించి విద్యార్థుల చేరికల పురోగతిని సమీక్షించాలని సూచించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తిచేసుకున్న దాదాపు 10 వేల మంది పిల్లలు ఉన్నప్పటికీ, వారిలో కేవలం 6,500 మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరారని కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో




అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస వసతులు కూడా లేని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు రేకుల షెడ్లు, అసంపూర్తి భవనాల్లో నడుస్తున్నప్పటికీ తల్లిదండ్రులను ఆకర్షిస్తూ పిల్లలను చేర్చుకుంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న "తల్లికి వందనం" వంటి పథకాల డబ్బులను లక్ష్యంగా చేసుకుని నాణ్యతలేని విద్యాసంస్థలు కొనసాగుతున్న నేపథ్యంలో.... అనుమతులు లేకుండానే ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ తరగతులు నిర్వహిస్తూ మూడు సంవత్సరాల చిన్నారులను కూడా నర్సరీ, ఎల్కేజీల్లో చేర్చుకుంటున్న పాఠశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయడంతో పాటు, అక్రమ అనుమతులు మంజూరు చేసినట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవున్నారు. అంగన్వాడీ ఆయాలు, అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టిగా తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లోని సదుపాయాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ఇప్పటికే దాదాపు 500 మంది పిల్లలను గుర్తించినట్లు వెల్లడిస్తూ, వారిని వెంటనే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేరికల డ్రైవ్ సమయంలో స్కూళ్లలో హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు అవసరమైతే తమ వాహనాల్లోనే పిల్లలను తీసుకువెళ్లి స్కూళ్లలో చేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ప్రత్యేక అధికారి తన పరిధిలో కనీసం ఒక గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతూ అక్కడి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# మోటారు పనిచేయడం లేదని సర్వీస్ వైర్ ఎత్తుకెళ్లారు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 18 :** విద్యుత్ మోటారు పనిచేయడం లేదని దానికి సంబంధించిన సర్వీస్ వైర్ ను ఎత్తుకెళ్లిన సంఘటన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలోని దళిత కాలనీలో ఉన్న విద్యుత్ మోటారు చాలా రోజుల నుండి పనిచేయడం లేదు. అయితే దానికి సంబంధించిన 80 మీటర్ల సర్వీస్ వైరును విద్యుత్ శాఖ అధికారులు తీసుకుని వెళ్లి అదే కాలనీలో మరో ప్రాంతంలో విద్యుత్ అవసరాలకు వినియోగించారు. అయితే విద్యుత్ మోటార్ కు సర్వీస్ వైరు బిగిస్తే నీటి అవసరాలు తీరుతాయని, ప్రస్తుతం కాలనీలో నీటి సమస్య ఉందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మోటారు పనిచేసే దశలో ఉందని మోటారుకు సంబంధించిన సర్వీస్ వైరు విద్యుత్ అధికారులు తీసుకొని వెళ్లి 18 నెలలు పైబడుతున్నప్పటికీ ఇంతవరకు మోటారుకు సర్వీస్ వైరు ఏర్పాటు చేయలేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే చర్య తీసుకుని విద్యుత్ మోటారుకు సర్వీస్ వైరు ఏర్పాటు చేయించి మోటారుకు బిగించే ఏర్పాటు చేయాలని, తద్వారా కాలనీలో నీటి సమస్య తీరుతుందని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఫిర్యాదు చేశారు.

## ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రములో మొదటి విడత ప్రవేశలకు దరఖాస్తులకు ఆహ్వానం.



**బేతంచెర్ల మే18 ( నందిపత్రిక ).** బేతంచెర్ల ప్రభుత్వ పారిశ్రామిక కేంద్రం (ఐటిఐ) లో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించు చున్నట్లు, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ డబ్ల్యూ, రాజశేఖర్ సోమవారం తెలిపారు. బేతంచెర్ల ప్రభుత్వ ఐటిఐ లో చేర దలుచుకున్న విద్యార్తిణి,విద్యార్థులు మే 18 వతేదీ నుండి జూన్ 10 వ తేది వరకు ఐటీఐ ఎపి గవర్నమెంట్ ఇన్ అను వెబ్ సైట్లో దరఖాస్థులు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. వెబ్ సైట్లో అప్లయ్ చేసుకున్న విద్యార్థిణి,విద్యార్థులు చివరి తేది జులై 2 వతేది ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకోవలయునని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థిణి ,విద్యార్థులకు జులై 8 వతేదీ నుండి జులై 15 వతేదీ లోపు, ప్రభుత్వ ఐటీఐ డోన్ లో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావలసిన ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిణి,విద్యార్థులకు కాల్ లెటర్స్ పంపడం జరగదని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థిణి, విద్యార్థులు గ్రహింప వలయునని బేతంచెర్ల ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ డబ్ల్యూ.రాజ శేఖర్ సోమవారం తెలియజేశారు.

# జిల్లా కేంద్రం లోని పోలీస్ ప్రధాన కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



## వివిధ విభాగాల పనితీరు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలన. ప్రజలకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశం.

**నంద్యాల క్రైం, మే18(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పలు ముఖ్యమైన విభాగాలను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి), పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విభాగం, సోషల్ మీడియా విభాగం, సైబర్ క్రైమ్, మరియు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్బి) ఫ్యాక్షన్ జోన్ తదితర విభాగాలను ఆయన సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయా విభాగాల అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

**స్పెషల్ బ్రాంచ్ & డీసీఆర్బి:** జిల్లాలోని శాంతిభద్రతల పరిరక్షణకు స్పెషల్ బ్రాంచ్ విభాగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు అనంతరం రికార్డులను పరిశీలించారు.

**డీసీఆర్బి** నేరాల నియంత్రణకు డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (డీసీఆర్బి)విభాగం పాత నేరస్థుల రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ పోలీస్ స్టేషన్లకు తగిన సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఉన్నతాధికారులకు కావలసిన సమాచారం తక్షణం అందించేలా నేరాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు.

**పాస్‌పోర్ట్ విభాగం:** ప్రజల నుండి వచ్చే పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ దరఖాస్తులను ఎలాంటి ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేసి పంపాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారదర్శకమైన సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**సైబర్ క్రైమ్ & సోషల్ మీడియా:** రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలపై నిఘా ఉంచడంతోపాటు సైబర్ క్రైమ్స్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసాంఘిక, చట్ట వ్యతిరేక పోస్టులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు.

**ఫ్యాక్షన్ జోన్ విభాగం:** జిల్లాలోని ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు నిఘా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి నిఘా ఉంచాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ శాఖలో ప్రతి విభాగం అత్యంత కీలకమైనది. విధుల్లో అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, ప్రజలకు త్వరితగతిన న్యాయం మరియు మెరుగైన సేవలు అందించడమే మన మొదటి ప్రాధాన్యతగా అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆయా విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ప్రభాకర్ రెడ్డి ,మల్లికార్జున గుప్తా ,సూర్యమౌళి, సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ మరియు పోలీస్ ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పెరిగిన పెట్రోలియం ధరలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

### వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి

**మంత్రాలయం , న్యూస్ :-** పెరిగిన పెట్రోలియం ధరలను కూటమి ప్రభుత్వమే భరించాలని వైఎస్సార్ సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ పార్టీ ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన మంత్రాలయం లో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి , మండల వైకాపా కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి మాజీ సర్పంచ్ భీమయ్య అధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికిముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా నాలుగు మండలాల వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి రాఘవేంద్ర కూడలిలో ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయం వరకు పెట్రోల్ ధరలు తగ్గించాలని ర్యాలీ చేపట్టి తహశీల్దార్ రమాదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్, డీజీల్ ధరలను వెంటనే తగ్గించాలని, ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పెట్రోల్ డీజీల్ ధరలని పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన పెట్రోల్ ధరలు పెంచడం దారుణమన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక దేశంలో అన్ని రాష్ట్రాలకంటే ఏపీ లోనే అత్యధికంగా పెట్రోల్, డీజీల్ ధరలు పెరిగాయన్నారు. గత ప్రభుత్వంలో పెట్రోల్ , డీజిల్ ధరలు ఒక్కసారి పెరిగితే దానిని అప్పుడు ప్రతిపక్ష పార్టీలు బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా రాద్ధాంతం చేయలేదా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి , రామ్మోహన్ నాయుడు ,వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



# జలధార - జలహారతి పనుల్లో పురోగతి వేగవంతం చేయాలి

### కౌశలం టెస్టుకు వచ్చే అభ్యర్థులకు పూర్తి సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మే 18(నంది పత్రిక):-** జిల్లాలో అమలవుతున్న జలధార-జలహారతి కార్యక్రమం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఎంపీడీఓలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జలధార - జలహారతి కార్యక్రమంపై ప్రతి శనివారం ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా సమీక్ష జరుగుతోందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన పనుల సంఖ్య, కలెక్టర్ కార్యాలయానికి పంపిన ప్రతిపాదనలు, మంజూరైన పనులు, ప్రారంభమైన పనులు, పూర్తయిన పనుల పురోగతిపై ప్రత్యేకంగా పరిశీలన జరుగుతోందన్నారు. గుర్తించిన పనుల సంఖ్యకు అనుగుణంగా మంజూరులు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పుడు అంచనాలు, అనవసర మెటీరియల్ వ్యయాలు ఉన్న పనులను తొలగించే అవకాశం ఉన్నందున అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మంజూరైన ప్రతి పని తప్పనిసరిగా గ్రౌండింగ్ దశకు చేరుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 92 శాతం పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 8 శాతం పనులను కూడా త్వరితగతిన ప్రారంభించేలా ఎంపీడీఓలు, నీటి వనరుల శాఖ ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**కౌశలం టెస్ట్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు : కలెక్టర్**

కౌశలం టెస్ట్ సాధారణ జాబ్ మేళా కాదని, ప్రత్యేక ఆన్‌లైన్ పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వర్ణగ్రామ్ - స్వర్ణవార్డ్ పరిధిలో డిజిటల్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులకు ఆర్టీజీఎస్ ద్వారా పరీక్ష తేదీలు, పరీక్ష కేంద్రాల వివరాలు పంపుతున్నప్పటికీ నంద్యాల జిల్లాలో హాజరు శాతం ఆశించిన స్థాయిలో లేదన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు డిజిటల్ అసిస్టెంట్లు పూర్తి సహకారం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. "సెన్సస్ సర్వే ఉంది,



సమయం లేదు" వంటి కారణాలతో అభ్యర్థులను వెనక్కి పంపడం జరగకూడదన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా అభ్యర్థుల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నందున ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కౌశలం టెస్ట్‌కు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనలను ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై బారాలు వేస్తున్న మోడీ విధానాలను వ్యతిరేకించండి : సిఐటియు



**కొత్తపల్లి - నంది పత్రిక:** పెట్రోల్ డీజిల్ ,గ్యాస్ ఎరువుల ధరలు పెంచుతూ ప్రజలపై ధరల బారాన్ని మోపుతున్న మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించారని సి ఐ టి యు మండల కార్యదర్శి కే దినేష్ సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలో ఆటోను తాళ్ళకు కట్టి లాగి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధాన్ని సాకుగా చూపి అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి అంటూ నరేంద్ర మోడీ ప్రభుత్వం డిజిల్ పైన 3.14 రూపాయలుపెట్రోల్ పైన3.29 రూపాయలు ధరలు పెంచి ప్రజలపై భారాలను మోపింది ఎప్పటికే వంట గ్యాస్ సిలిండర్ల ధరలు ఎరువుల ధరలు విపరీతంగా పెంచిన మోడీ ప్రభుత్వం తాజాగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరల వల్ల సామాన్యులపై మరింత భారం పడుతుందని అన్నారు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రులు పెరిగినప్పటికీ భారత దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచబోమని చెప్పి ఎన్నికల అయిపోయిన మరుక్షణమే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు గతంలో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 142 డాలర్లు ఉన్నప్పుడు లీటర్ పెట్రోల్ 60 రూపాయలు ఉండేది తగ్గినప్పుడు కూడా ధరలు తగ్గించకుండా మనదేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల వల్ల రవాణా ఖర్చులు ఎరువుల ధరలు నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతాయని సామాన్య మధ్యతరగతి ప్రజలు కూడా ఈ ధరల భారాన్ని తట్టుకోవడం కష్టంగా ఉంటుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికైనా పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ దాసు దేవకుమార్ పవన్ ఆటో యూనియన్ నాయకులు శంకర్ రెడ్డి నాయక్ రవి పాల్గొన్నారు



# సెన్సస్ హౌస్ లిస్టింగ్‌లో నిర్లక్ష్యం వద్దు - ప్రతి ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి : కలెక్టర్

### మే 20లోపు హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలి

### కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకులకు నిధుల కొరత లేదు - అర్హులకు రూ.3 లక్షల మంజూరు

### జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి

**నంద్యాల బ్యూరో, మే 18(నంది పత్రిక):-** జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తాసిల్దారులు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, మే 20వ తేదీ నాటికి ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో "డోర్ లాక్"గా నమోదు చేసిన గృహాల సంఖ్య అధికంగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాలో ఇన్ని



ఇళ్లు తాళాలు వేసి ఉండటం అనుమానాస్పదంగా కనిపిస్తోందని పేర్కొంటూ, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని స్వయంగా సందర్శించి క్రాస్ చెక్ చేయాలని ఆదేశించారు. అధికారులు కనీసం 95 శాతం గృహాల వివరాలు, 80 శాతం జనాభా సమాచారం పూర్తి చేయాలన్నారు. మనమిత్ర క్యాంపెయిన్ మరియు వాట్సాప్ సేవల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు వారి మొబైల్ ఫోన్ల ద్వారానే వాట్సాప్ సేవలను వినియోగించే విధానం నేర్పించి, కుల ధృవీకరణ పత్రాలు సహా ఇతర సేవలకు అదే వేదిక ద్వారా దరఖాస్తు చేయించాలన్నారు. దీనివల్ల ప్రజలకు సులభ సేవలు అందడంతో పాటు వాట్సాప్ గవర్నెన్స్ వినియోగం పెరుగుతుందని తెలిపారు. వచ్చే వారం నుంచి ఈ అంశంపై కూడా ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకుల ఏర్పాటు విషయంలో అర్హులైన వారికి ఎటువంటి నిధుల కొరత లేకుండా ఒక్కో బ్లాక్‌కు రూ.3 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ టాయిలెట్ అవసరమున్న వారు ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఇప్పటివరకు వెటర్నరీ హాస్పిటల్స్ మరియు మండల సమాఖ్యల నుంచే ప్రతిపాదనలు అందాయన్నారు. దరఖాస్తులు అందిన ప్రతి అర్హత ప్రాంతానికి టాయిలెట్ బ్లాకులు మంజూరు చేయడంలో ఎలాంటి ఆటంకం ఉండదన్నారు. గత ఏడాది సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్‌తో పాటు మోడల్ స్కూల్స్‌కు తొలి ప్రాధాన్యతగా టాయిలెట్ బ్లాకులు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 579 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లను మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 114 ఫిర్యాదులు....

### ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాము...




**నంద్యాల క్రైం, మే18(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన (పీజీఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అర్జీదారుల నుండి 114 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. అనంతరం చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా మరియు ఫిర్యాదులను పునరావడం కాకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

# గిరిజన హ్యాబిటేషన్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రారంభం

### ప్రజా సమస్యల పరిష్కారానికి "జన సునవాయి" కార్యక్రమాలు

### గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి : కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల బ్యూరో, మే 18(నంది పత్రిక):-** గిరిజన మరియు వెనుకబడిన హ్యాబిటేషన్ల సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు లక్ష్యంగా జిల్లాలోని 14 మండలాల్లో ఎంపిక చేసిన 48 హ్యాబిటేషన్లలో మే 18 నుండి 25వ తేదీ వరకు జన్ - భాగిరదీ కార్యక్రమం నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కార్యక్రమాన్ని నిర్వహణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలోని 14 మండలాలకు చెందిన 48 హ్యాబిటేషన్లలో "జన్-భాగీదారి" కార్యక్రమాన్ని మే 18 నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్ మరియు దజ్ గోవా గ్రామాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రతి రోజు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మే 19న అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, రాబోయే రోజుల కార్యక్రమాలపై గ్రామస్తులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే "జన సునవాయి" కార్యక్రమం నిర్వహించే ప్రదేశాలను ముందుగానే నిర్ణయించి, గ్రామ పెద్దలు మరియు ప్రజలకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మే 20న గ్రామాల్లో "ట్రాన్సెక్ట్ వాక్" నిర్వహించి డ్రైనేజీ, పారిశుద్ధ్యం, ప్లాంటేషన్, తాగునీరు వంటి సమస్యలను గుర్తించి నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. పీడీ డ్వామా, ఏపీవోలు, మండల స్థాయి అధికారులు గ్రామాన్ని పూర్తిగా సందర్శించి ప్రజల అవసరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని పేర్కొన్నారు. మే 21 నుండి 23 వరకు సచివాలయాలు లేదా ఎంపీడీవోలు నిర్ణయించిన ప్రదేశాల్లో "జన సునవాయి" కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తుల ఫిర్యాదులు, సమస్యలను స్వీకరించాలని




తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ పథకాల పురోగతి, ప్రారంభం కాని ఇళ్ల వివరాలు, ఆధార్ కార్డులు, ఉపాధి హామీ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రతి హ్యాబిటేషన్‌కు నియమితులైన ఇంచార్జ్ అధికారులు తమ బృందాలతో కలిసి వచ్చిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ఎంపీడీవోలు, జిల్లా అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25న జిల్లా వ్యాప్తంగా వచ్చిన మొత్తం ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి నివేదికను డైరెక్టరేట్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ మరియు భారత ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మే 19 నుండి 25 వరకు డిప్యూటీ డీఎంహెచ్ఓల పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు "జన్ భాగీదారి" స్ఫూర్తితో కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతికి సంబంధించిన ఫోటోలు, వివరాలను నిరంతరం అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆళ్లగడ్డ, బనగానపల్లి, డోన్, నంద్యాల నియోజకవర్గాలకు యానిమల్ హాస్టళ్లు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ మరియు పశుసంవర్ధక శాఖల సమన్వయంతో పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. పాణ్యం, శ్రీశైలం, నందికొట్కూరు ప్రాంతాల్లో తగిన స్థలాల గుర్తింపుపై చర్యలు చేపట్టాలని సంబంధిత తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. పశువుల హాస్టళ్ల నిర్వహణను గ్రామపంచాయతీలు లేదా డ్వాక్రా సంఘాల ద్వారా చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా విద్యుత్, వీధి దీపాల నిర్వహణలో ఇంధన పొదుపు సాధించే అవకాశాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

శాశ్వత పశుగ్రాసం పెంపకానికి రైతులు ముందుకు వస్తే వారికి కూడా ఉపాధి హామీ పథకం వర్తింపజేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలి-సిపిఐ

**సిరివెళ్ల(నంది పత్రిక)**శిరివెళ్ల పొలిమేరలో నిరూపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు పంచేవరకు పోరాటాలు కొనసాగిస్తాం శిరివెళ్ళ పొలంలో నిర్వహించిన భూ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులను హెచ్చరించిన

సిపిఐ- నంద్యాల జిల్లా కార్యదర్శులు రంగనాయుడు,పి.సుంకయ్య

నిరూపయోగంగా ఉన్న శిరివెళ్ళ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జెండాలు పాతి భూపోరాటం చేయడం జరిగిందని సిపిఐ-ూ×ుఖజ నంద్యాల జిల్లా కార్యదర్శులు రంగనాయుడు గారు, సుంకయ్య గారు తెలిపారు. ఈ భూ పోరాట కార్యక్రమం ఆళ్లగడ్డ సిపిఐ కార్యదర్శి భాస్కర్,ఇసుకపల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి మధు అధ్యక్షతన జరిగింది ఈ భూపోరాట కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్,సిపిఐ ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు,భార్గవ్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న,శిరివెళ్ళ మండల రైతు సంఘం కార్యదర్శి మౌలాలి,రుద్రవరం మండల సిపిఐ కార్యదర్శి నరసింహులు,ూ×ుఖజ నంద్యాల పట్టణ కార్యదర్శి ధనుంజయ్,ఇసుకపల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి మధు, సహాయ కార్యదర్శి పాముూలేటి మరియు భూమి లేని నిరుపేదలు పాల్గొన్నారు.



# అధికారుల తీరు ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి





## ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా రీఓపెన్ శాతాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు

## పీజీఆర్ఎస్ ద్వారా 321 అర్జీలు స్వీకరణ

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మే 18(నంది పత్రిక):-** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను అధికారులు సానుకూల దృక్పథంతో పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా చరవాణి ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్వో రామునాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఆర్డీఓలు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యాలయ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదులపై సంబంధిత శాఖ అధికారులు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ, పంచాయతీరాజ్, పోలీసు, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వాటర్ రిసోర్సెస్, ఆర్టీసీ, సమగ్ర శిక్ష, స్వర్ణగ్రామ్–స్వర్ణవార్డ్, ఐసీడీఎస్, సాంఘిక సంక్షేమం, ఆర్ అండ్ బీ శాఖల అధికారులు మాత్రమే ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన శాఖల అధికారులు కూడా ఇదే విధానాన్ని అనుసరించడంలో ఎందుకు విఫలమవుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. ఫిర్యాదుదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు భాషలో ఉండాలని సూచించారు. "సంబంధం లేదు" వంటి నిర్లక్ష్య సమాధానాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆంగ్ల భాషలో సమాధానాలు ఇవ్వడం వల్ల గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పాములపాడు మండలానికి చెందిన ఒకే ఫోటోను పది రకాల అర్జీలకు అప్‌లోడ్ చేయడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో గత శుక్రవారం ఆళ్లగడ్డలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 578 అర్జీలు అందినట్లు చెప్పారు. వాటిని 88 మంది అధికారులకు పంపించామని, ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అనుమతులు, ధ్రువపత్రాలు కూడా వేగంగా జారీ చేయాలని సూచించారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా మే 22న ఆళ్లగడ్డలో నిర్వహించే ప్రత్యేక ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు వ్యక్తిగత వాహనాల్లో కాకుండా జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ప్రత్యేక బస్సులో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎం అర్జీల పరిష్కారంలో రీఓపెన్ శాతం తగ్గించేందుకు అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి స్థాయిలో రీఓపెన్ శాతం 17.7గా, ఉప ముఖ్యమంత్రి స్థాయిలో 15.29గా ఉండగా, జిల్లాలో ప్రస్తుతం 9.4 శాతం ఉందని తెలిపారు. దీన్ని 5 శాతానికి తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 162 అర్జీల స్వీకరణ** భూ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ఇప్పటివరకు 162 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 9, అడంగల్ సవరణలకు సంబంధించినవి 35, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22–ఏ భూములకు సంబంధించినవి 14, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 27, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 26, సర్వే మరియు రీ–సర్వేలకు సంబంధించినవి 47, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 4 అర్జీలు ఉన్నాయని వివరించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యలు** నంద్యాల మండలం పొన్నాపురం కాలనీకి చెందిన మల్లెల కుమారి గత 25 సంవత్సరాలుగా అదే గ్రామంలో నివసిస్తున్నప్పటికీ తనకు స్వంత ఇల్లు లేదని, స్థలం కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి సమర్పించారు. పాణ్యం మండలంలోని 172 రైల్వే గేట్ సమీప ప్రాంత రైతులు జిందాల్ పరిశ్రమకు సంబంధించిన బొగ్గు రవాణా వల్ల బొగ్గు ధూళి వ్యవసాయ భూములపై పడుతూ పంట దిగుబడులు తగ్గుతున్నాయని, సాగునీరు కూడా కలుషితమవుతోందని ఫిర్యాదు చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల మండలం నూనెపల్లె గ్రామానికి చెందిన ఆర్. లక్ష్మిరెడ్డి తనకు చెందిన పొలానికి వెళ్లే దారిని పక్క భూమి యజమానులు నిరోధిస్తున్నారని, సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అనంతరం ముగ్గురు అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి, వారి సమస్యలు పరిష్కరించబడిన విధానం, అందిన సేవలపై సంతృప్తి ఉందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# వివాహిత ఆత్మహత్య



**రుద్రవరం ప్రతినిధి మే 18 (నంది పత్రిక):** మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన సౌభాగ్య (25) అనే వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జయప్ప తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మృతురాలు సౌభాగ్య భర్త పాములేటి తాగుడు వ్యసనాలకు బానిసై కుటుంబ పోషణను పట్టించుకోకుండా తిరుగుతూ ఉండడంతో అతని భార్య అయిన సౌభాగ్య జీవితంపై విరక్తి చెంది ఇంటి ముందు కల్లాపి చల్లే సౌభాగ్య పొడిని నీటిలో కలుపుకొని తాగిందన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ కోలుకోలేక మృతి చెందిందన్నారు. మృతురాలకు కుమార్తె కుమారుడు ఉన్నారన్నారు. మృతురాలు తండ్రి చిన్న వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## నరసాపురంలో ఘనంగా సింజెంటా 'ఎన్‌కే ఉడాన్' రైతు అవగాహన సదస్సు



**రుద్రవరం ప్రతినిధి మే 18 (నంది పత్రిక):** మండలంలోని నరసాపురం గ్రామంలో సింజెంటా సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం సీజన్‌లో మొక్కజొన్న సాగు చేసే రైతులకు మార్గదర్శకంగా నిర్వహించిన 'ఎన్‌కే ఉడాన్' రైతు అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. చుట్టుపక్కల 20 గ్రామాల నుంచి 500 మందికి పైగా రైతులు హాజరైన ఈ సదస్సులో సింజెంటా ఏపీ బిజినెస్ మేనేజర్ వీరమాచినేని రామ్ భూపాల్ మాట్లాడుతూ.. 120 రోజుల పంటకాలం కలిగిన 'ఎన్‌కే 6802' హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం బలమైన ఈదురు గాలులు, ప్రతికూల వాతావరణం, నీటి ఎద్దడి, తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని, గత రెండేళ్లుగా రైతులకు మంచి లాభాలను అందిస్తోందని వివరించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడులు సాధించిన ఆదర్శ రైతులకు సత్కారం జరిగింది. అనంతరం ఆళ్లగడ్డ అన్నదాత సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన 'ఎన్‌కే 6802' విత్తనాలు తమ దుకాణంలో అందుబాటులో ఉన్నాయని, రైతులు వీటిని సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచిస్తూ, విత్తనాల కోసం 9866008198 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింజెంటా ఉన్నతాధికారులు జయ్ దీప్ దాస్, మహేష్ టెస్సా, తిరుమలయ్య, భరత్ చంద్ర, సూర్య ప్రభాకర్, సంస్థ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## నీట్ లీకు మరియు పెంచిన ధరల పైన కూటమి ప్రభుత్వం మౌనం దేనికి..?

## కర్నూలు జిల్లా అభివృద్ధి పైన ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని ఎలా మోసం చేస్తున్నాయో మీ ద్వారా ప్రజలకుతెలియజేస్తున్నామని రాహుల్ గాంధీ ఇతర దేశాలకు విజిట్ చేసినప్పుడు మన దేశం గురించి మాట్లాడితే మన దేశ ప్రతిష్టను తగ్గిస్తున్నారని మాట్లాడిన బిజెపి నాయకులు అదే ప్రధాని నరేంద్ర మోదీ నెదర్లాండ్స్ పర్యటనకు వెళ్ళినప్పుడు ఆయన మాటల్లో దేశ ఉన్నత్యాన్ని ఎంతవరకు కాపాడుతున్నారు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని, అలాగే 22 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాస్తే ప్రశ్నాపత్రం బహిర్గతం లీక్ చేసిన వ్యక్తుల మీద మరియు సంబంధిత మంత్రుల మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గతంలో కాంగ్రెస్ పాలనలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సంబంధిత మంత్రులు వెంటనే రాజీనామా చేశారని ఈరోజు విద్యార్థుల ఆక్రందన ప్రధాని మోడీ కి వినపడటం లేదా అని ప్రశ్నించారు. మొత్తానికి దేశ భవిష్యత్తు మీద దెబ్బ కొట్టారని అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని గత రెండు నెలల నుండి కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, రైతులు పంటలు వేసుకునే సమయం లో విత్తనాలు, యూరియా, ఫెర్టిలైజర్, మందుల రేట్లు విపరీతంగా పెంచారని, పెరవలి వద్ద బంగారు తవ్వకాలు చేపడుతున్నామని ఇంతవరకు మీరు చేపట్టిన పనులు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడ్డాయని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల వల్ల జిల్లా అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించారు. నీటి ప్రాజెక్టుల విషయంలో వేదవతి గుండ్రేవుల ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, అలాగే హైకోర్టు బెంచ్ ఇంతవరకు ఎందుకు రాలేదని జిల్లా అభివృద్ధి పైన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని జిల్లా అభివృద్ధి గురించి ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాలని కూటమి ప్రభుత్వం చేసే అవినీతి అక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఎండగడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముగ్గురు పిల్లలకు 30వేలు, నలుగురు పిల్లలు కంటే 40 ఇస్తామంటున్నారని వీటివల్ల అభివృద్ధి చెందిన దేశాలలో ఇలాంటి స్కీములు పనిచేస్తాయని లేకుంటే పేదరికం పెరిగిపోతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వశీ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 42వినతులు.

## డిప్యూటీ కమిషనర్ అమరయ్య.



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 18నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 26మంది వినతులు సమర్పించగా, 15మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తాతా నగర్ నందు అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, లీలామహల్ సమీపంలోని పిఎస్ 4 వద్ద రోడ్డు సైడ్ అక్రమ నిర్మాణలను పరిశీలించాలని, ప్రగతి నగర్ లో రోడ్డు పైన బోర్ వేస్తున్నారు పరిశీలించాలని, పడిపోయేందుకు సిద్ధంగా ప్రమాధాకరంగా ఉన్న చెట్టు తొలగించాలని, మధురా లాడ్జి నిర్మించి 56సంవత్సరాలు అవుతున్నది పునర్నిర్మానికి అనుమతి ఇవ్వాలని, గొల్లవాణిగుంటలో బోటింగ్, సుందరీకరణ చేయాలని, వరదరాజ నగర్ నందు వర్షపు నీరు ఆగిపోతున్నది వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని, అంకుర హాస్పిటల్ రోడ్డు నందు చెట్లకు నీరు పట్టాలని, చెత్త శుభ్రం చేయాలని, వైకుంఠపురం వద్ద కాలువలు మారమ్మత్తులు చేయాలని కోరారు. భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.



# ఎండల తీవ్రతలో చల్లని సేవ పోరుమామిళ్ల బస్టాండ్ లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**పోరుమామిళ్ల, మే 18 (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని బస్టాండ్‌లో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు, ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు, బస్సుల కోసం వేచి ఉన్న వారికి, వృద్ధులకు మరియు ఇతరులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమాన్ని పసుపులేటి వెంకటమ్మ (సంటెమ్మ ) సేవా సంస్థ ఆధ్వర్యంలో కల్లూరి రామకృష్ణారెడ్డి (టీచర్) నిర్వహించగా, వేసవి వేడిలో అలసిపోయిన ప్రజలు మజ్జిగ సేవించి ఉపశమనం పొందారు. సామాజిక సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.ప్రజలకు ఎండల సమయంలో తాగునీరు, మజ్జిగ వంటి సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని స్థానికులు పేర్కొన్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రయాణికులు, కూలీలు, వ్యాపారులు కూడా ఈ కార్యక్రమంలో భాగమై మజ్జిగ సేవించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు: కె.ప్రవీణ్ (ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆఫీస్ సెక్రటరీ), ఫణి రావు (ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ) స్వామి, బీరం రామకృష్ణారెడ్డి, విజయ్ చంద్ర, రాజశేఖర్, శ్రీనివాసులు (టీచర్) తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ వి విజయ మనోహరి



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి , పార్లమెంటు ఇంచార్జి బుట్ట రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినూత్నంగా బైక్‌ను తాడుతో లాగుతూ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఇంధన ధరల భారం మోపడం దారుణమన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక వ్యాట్, సెస్‌లను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కొనసాగితే వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నాయకులు, అనుబంధ విభాగాలు నాయకుల మాజీ కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమిళనాడు తరహాలో నంద్యాలలో అసెంబ్లీ ఎన్నికల్లో గోళ్ళ రాజేష్ కు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారా.

### నూతన పార్టీకి అడుగులేస్తున్న గోళ్ళ రాజేష్. పేద ప్రజల ఆశీర్వాదాలతో నిర్ణయాన్ని ప్రకటించనున్నారా.

**నంద్యాల మే 18 కె.ఎస్.కె.న్యూస్ ( కంభం సతీష్ కుమార్ శెట్టి )** నంద్యాలలో రాజకీయాలు రోజు,రోజుకు మారుతున్నాయి.దేశ చరిత్రలో నంద్యాల రాజకీయాలకు పెట్టిన పేరు.నంద్యాల నుంచి ఎన్నికై రాష్ట్రపతి,ప్రధాని,మంత్రులు, ఎమ్మెల్యే లు అవుతున్నా నంద్యాల ప్రజలకు,పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు చేసింది ఏమి లేదు.పార్టీలను నమ్ముకున్న కార్యకర్తలు లక్షల్లో నష్టపోయారు.లక్షలు నష్టపోయినా కార్యకర్తలకు గుర్తింపు లేదు,సముచిత పదవులు రావడం లేదు.నాయకులు మాత్రం పదవులు పొందుతూ డబ్బు,పేరు తెచ్చుకుంటున్నారు.గత 25 ఏళ్ళుగా బిజెపి,కాంగ్రెస్, టీడీపీ,వైసిపి పార్టీల నాయకులు మాత్రమే గెలుపొందుతున్న విషయం విదితమే.ఏ పార్టీలో నాయకులు వచ్చినా అధిచేస్తాం,ఇది చేస్తాం అని రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న విషయాన్ని గుర్తించారు.నాయకులు స్వప్రయోజనం తప్ప ప్రజా సమస్యలు గాలికివదిలేశారు.భూ కబ్జాలు,ఇసుక,ఎర్ర మట్టి,మొరుసు మాఫియా కు సహకరిస్తూ లోపాయి కరి ఒప్పందాలు కుదుర్చుకోవడం వెళ్ళే మాఫియా ఆగడాలు సాగిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.వారికి అధికారుల మద్దతు ఉండడంతో రెచ్చిపోతున్నారు.ఈ నేపథ్యంలోనే తమిళనాడు ఎన్నికల్లో ప్రధాన పార్టీలను సినీ నటుడు విజయ్ మట్టి కరిపించి తమిళనాడు ముఖ్య మంత్రి అయిన విషయం విదితమే.ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.ఇదే నేపథ్యంలో నంద్యాలలో కాంగ్రెస్ ,టీడీపీ,వైసిపి నాయకులు ఇప్పటివరకు గెలిచినా చేసింది ఏమీలేదని,అన్నిట్లో ఏ ప్రభుత్వం వస్తె ఆ ప్రభుత్వం నాయకులు ప్రతి పక్షం నాయకులతో చేతులు కలిపి మీకు ఇంతా మాకు ఇంత అనే విధంగా మరిదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో నంద్యాల ప్రజలకు ఓ కొత్త నాయకుడు పుట్టుకొచ్చారని ప్రజల్లో చర్చించుకోవడం విశేషం.నంద్యాల పట్టణానికి చెందిన గోళ్ళ రాజేష్ వ్యాపారాలు చేసి బాగా సంపాదించినట్టు తెలుస్తోంది.పుట్టిన గడ్డకు తోచిన సహాయం చేయాలని గత ఏడాది నుంచి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు.ఇన్నేళ్లుగా అటు ప్రభుత్వం కానీ రాజకీయ నాయకులు కానీ మీడియా ను పట్టించుకొని సందర్భంలో మీడియా ప్రతి నిధులకు ప్రతి నెల 1500 ఆర్థిక సహాయం చేస్తున్నారు.మరో వైపు ఒక్క రూపాయికి కడుపు నిండా భోజనం పెడుతూ,ఇటీవల మొబైల్ వాహనం ఏర్పాటుచేయడంతో ప్రజలు హర్షిస్తున్నారు.ఇలా సేవ చేస్తున్నవారు రాజకీయాల్లోకి వస్తె మరింత సేవ చేస్తారని పేద ప్రజలు చర్చించుకోవడం హాట్ టాపిక్ గా మారింది.మరో విశేషం ఏమంటే అన్నా క్యాంటీన్లో సైతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5 రూపాయలకు భోజనం పెడుతుంటే గోళ్ళ రాజేష్ ఒక్క రూపాయికే పేదల కడుపు నింపుతున్నారు.ఇలాంటి వారు రాజకీయాల్లోకి వస్తె పేద ప్రజల బతుకులు బాగుపడతాయి ఒక్క రూపాయికి రొట్టె పప్పు తింటున్న ప్రజలు చెప్పడం విశేషం.రాజకీయాల్లోకి రావాలని



ఆయనకు ఉద్దేశం ఉందో తెలియదు కాని ప్రజలు మాత్రం రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారు.మరో మూడేళ్ల ఉంది కాబట్టి ఎవరి అండదండలు లేకుండా సొంతంగా తన సత్తా నిరూపించుకొని రాజకీయాల్లోకి అడుగుపెడతారని తెలుస్తోంది.నిరుద్యోగ యువత కోసం త్వరలో ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారం కు కృషిచేస్తున్నారు.పేద ప్రజలకు ఎన్నో పథకాలు నిర్వహిస్తూ సేహబాష్ అని పంచుకుంటున్న గోళ్ళ రాజేష్ కు మీడియా,పేద ప్రజల మద్దతు ఎలాగూ ఉంది.రాజకీయాల్లో మార్పు కు మనము అందరము ఓటు అనే ఆయుధంతో మార్పుకు శ్రీకారం చుట్టడం మన బాధ్యత.రాజకీయాల్లోకి ఎవరు వచ్చినా ఆలోచన చేసి ఓటు వేద్దాం.అభివృద్ధి చేసే నాయకులనే గెలిపించుకుందాం.

## ప్రభుత్వ గుర్తింపు లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. మే 18 . (నంది పత్రిక ):** ప్రభుత్వ గుర్తింపు లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు. ఏ పి ఎడ్యుకేషన్ యాక్ట్ 1982, మరియు పాఠశాల నిబంధనలు జి ఓ .1 రూల్ 3&4 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు అనుమతి రాకుండా ప్రచారం చేయడం, అడ్మిషన్ లు నిర్వహించడం చట్ట విరుద్ధం కాబట్టి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టణంలో ప్రభుత్వ, మున్సిపల్ అనుమతి లేని విద్యాసంస్థల బ్యానర్లు, ఫ్లెక్సీలు , హోర్డింగ్స్ ను మున్సిపల్ అధికారులు తక్షణమే తొలగించాలన్నారు.సోమవారం స్పందన లో పిడిఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారిజనార్ధన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి రాంబాబు జిల్లా కార్యదర్శి నిరంజన్,జిల్లా కార్యదర్శి సురేష్ లు మాట్లాడుతూ జి ఓ. 1 కి వ్యతిరేకంగా నంద్యాల పట్టణంలో ప్రభుత్వ గుర్తింపు లేకున్నా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ వారు తప్పుడు పద్ధతిలో ప్రచారం నిర్వహిస్తూ నంద్యాల పట్టణంలో ప్రతి సెంటర్లో మా స్కూలుకు పర్మిషన్ ఉంది అని, అడ్మిషన్స్ ఓపెన్ అయ్యాయని బ్యానర్లు వేశారని తక్షణమే వాటిని తొలగించాలని కోరారు. ఒకవైపు బిల్డింగ్ పూర్తి కాకముందే మౌలిక వసతులు కల్పించక ముందే పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు ఎలా వస్తుందని, ఏ విధంగా పాఠశాల యాజమాన్యం ప్రచారం చేస్తుందని ఇది నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు.విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్లకు తెరలేపి విద్యార్థులను,విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రభుత్వ అనుమతి రాకున్నాకూడా,వచ్చిందని అందర్నీ మోసం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై, శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ లపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్ట్ 1982, జి ఓ 1 ప్రకారం ఒక విద్యాసంస్థకు ప్రభుత్వ అనుమతి రాకముందే ఆ పాఠశాల అక్రమంగా పాఠశాల బ్యానర్లు,ఫ్లెక్సీలు,హోర్డింగ్ లు వేయకూడదని చట్టం లో ఉన్న కూడా వాటి నిబంధనలను అతిక్రమించి తప్పుడు పద్ధతిలో ప్రచారం చేస్తున్నారని ఆ పాఠశాలలకు ప్రస్తుతం ఇప్పటివరకు కూడా ప్రభుత్వ గుర్తింపు లేదని తక్షణమే ఆ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పాఠశాల ముందర పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు వేంకటాద్రి,జిల్లా నాయకులు విజయ్, ప్రతాప్, అంకిట్ పాల్గొన్నారు.

# ప్రజల పై కూటమి ప్రభుత్వము బాదుడే బాదుడు






### పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలకు నిరసనగా వైసిపి నిరసన ర్యాలీ తహసిల్దార్ కు వినతి పత్రం

**బనగానపల్లె మే 18 నంది పత్రిక** అధికారం కోసం ఎన్నికల ముందు ప్రజలపై ఎటువంటి భారం మోపమని ఇటువంటి చార్జీలు పెంచమని హామీలు గుప్పించిన కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే ప్రజలపై బాదుడే బాదుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారము వైఎస్ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు ఈ ర్యాలీ వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. బనగానపల్లె నియోజకవర్గం లోని మండలాల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పెరిగిన పెట్రోల్ డీజిలకు నిరసనగా ఆటోను తాళ్లతో కట్టి మాజీ ఎమ్మెల్యే, కార్యకర్తలు ఆటోను లాగారు ఈ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం చేరుకోగానే మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఈ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంకోసం ఏ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చిన నాటి కూటమి ప్రభుత్వం..అధికారం చేపట్టగానే పెంచిన కరెంట్, డీజిల్,పెట్రోల్ తో ప్రజలపై బాదుడే బాదుడు కార్యక్రమాన్ని తమ పెట్టారని ఎందుకు నిరసనగా వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి వైసీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి జిల్లా యువజన అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, గుండం నాగేశ్వర్ రెడ్డి,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,కునుకుంట్ల రామన్న,అంబటి రవిరెడ్డి,బండి బ్రహ్మానందరెడ్డి, సుబ్బు తల్లం, వాయునంద గౌడ్,సురా కిషోర్,మాజీ వార్డు మెంబర్ సురేష్,సన్నల జనార్ధన్ రెడ్డి, నీలి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ మోహన్,చినరాజుపాలెం తండా ఈశ్వర్ నాయక్, చిక్కెపల్లి ప్రసాద్ రెడ్డి,నందవరం తులసి రెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి,చిక్కెపల్లి రామకృష్ణ రెడ్డి,గువ్వల రామకృష్ణారెడ్డి,కలుగొట్ల రాజేంద్రనాథ్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,జస్వంత్ రెడ్డి,ధనకొండ నాగేశ్వర్ రెడ్డి, గుల్లదుర్తి సునీల్ కుమార్ రెడ్డి,మండల భాస్కర్ రెడ్డి,వేంకటేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి,గుంజలపాడు రామసుబ్బారెడ్డి, రేవనూరు హరినాథ్ రెడ్డి, జోళదొరాశి సుబ్బరాయుడు,భీమునిపాడు వీర రెడ్డి, కంపమల్ల వెంకటేశ్వర రెడ్డి, శేషిరెడ్డి, వల్లంపాడు రామిరెడ్డి, టంగుటూరు వంగాల సురేష్ కుమార్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిజియోథెరపీ పై అవగాహన సదస్సు



**రుద్రవరం ప్రతినిధి మే 18 (నంది పత్రిక):** మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ఫిజియోథెరపీ వైద్యులు సంతోష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శారీరక చికిత్స (ఫిజియోథెరపీ)పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మానవ శరీర శ్రమ ప్రాధాన్యతను వివరిస్తూ, వివిధ రకాల నొప్పుల నివారణకు ఈ చికిత్స ఏ విధంగా దోహదపడుతుందో ఉద్యోగులకు వివరించారు. ఇదే తరుణంలోభారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు గతంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల కొనసాగింపుగా నిర్ణీత గిరిజన గ్రామాలలో మే 18 నుండి మే 25, 2026 వరకు నిర్వహించనున్న 'ప్రజా భాగస్వామ్యం అందరి కంటే దూరం, అందరి కంటే ముందు' కార్యక్రమాల ప్రణాళికను సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ వారు విడుదల చేశారు. రుద్రవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎన్. భాగ్యలక్ష్మి ఈ వివరాలను వెల్లడిస్తూ... మే 18న జిల్లా అధికారి కార్యాలయంలో ఉద్యమ ప్రారంభం, మే 19న గ్రామసభలు, మే 19 నుండి 25 వరకు అర్హతల గుర్తింపు మరియు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాలు, మే 20న గ్రామ పర్యటనలు, మే 21 నుండి 23 వరకు ప్రజా వినతుల స్వీకరణ, సమస్యల త్వరితగతిన పరిష్కారం, మే 24న ప్రగతి నివేదిక తయారీ మరియు చివరి రోజు మే 25న జిల్లా ఉన్నతాధికారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం, ముగింపు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు .గిరిజన ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత శిబిరాలను, సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి.. సిఐటియు.



**వెలుగోడు, మే 18 (నంది పత్రిక):** పెరుగుతున్న, డీజిల్ ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇంధన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వెలుగోడు మండల సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు నాయకులు వెంకటయ్య అధ్యక్షతన వెలుగోడు బస్టాండ్ వద్ద కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆవాజ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, రామాంజనేయులు,సిఐటియు కార్యదర్శి నాగమోహన్,ఆవాజ్ నాయకులు నూరుల్లా,మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం సామాన్య ప్రజల జీవనంపై తీవ్ర భారం పడుతోంది. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై భారం మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భాష, కరీముల్లా, కృష్ణ, దేవరాజు, సుధాకర్, నూరుల్లా, రహంతుల్లా, ఖాదర్ బాషా, అబ్దుల్లా, శివ తదితరులు పాల్గొన్నారు.

# మీలాగా చిల్లర రాజకీయాలు చేయడం నాకు తెలియదు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ నగరంలోని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ మే 14 వ తారీకు జరిగిన ధర్నా కార్యక్రమంలో నేను మాట్లాడిన మాటలకు చాలామంది చోట మోటా నాయకులు నా గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదమన్నారు కర్నూల్ టౌన్ లో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు వైఎస్ఆర్సిపి నాయకులపై అనేక కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ధర్నా ఏర్పాటు చేయడం జరిగింది ఆ కార్యక్రమంలో టీజీ భరత్ గురించి 45 కోట్ల లంచం గురించి నా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని టీజీ భరత్ కేసు పెడతామన్నారు పెట్టమనండి నా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని నేను ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. మీలాగా మీ నాయకుడు నారా లోకేష్ లాగా కర్నూల్ మాజీ శాసనసభ్యులు 600 కోట్లు లంచాలు తీసుకున్నారని చెప్పారు మీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఆరు కోట్ల రూపాయలైనా ఆఫీస్ ఖాన్ దగ్గర రికవరీ చేశారా అని అడుగుతున్నా అలాగే పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి భూ కబ్జాల కాటసాని అని చెప్పిన నారా లోకేష్ రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఒక ఎకరాయినా ఒక సెంట్ అయినా రికవరీ చేశారా అని అడుగుతున్నాను అలాగే ఆత్మకూరు శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి గురించి కూడా చాలా ఆరోపణలు చేశారు ఒకటైనా నిరూపించారా అని అడుగుతున్నాను నంద్యాల ఎంపీ శబరి మాట్లాడిన మాటలు చాలా విచిత్రంగా ఉన్నాయి . ఎందుకంటే వారి తండ్రిని గౌరు వెంకట్ రెడ్డి తిట్టినప్పుడు ఎక్కడికి వెళ్లావు నందికొట్కూరు పట్టణంలో మాంద్ర శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మీ నాన్నని విమర్శించి ఇన్ని రోజులు అవుతున్న ఒక్కరోజైనా ప్రెస్ మీట్ పెట్టావా నేను ఏదో ఉండే విషయం మాట్లాడితే అమెరికా నుండి వచ్చి ఇక్కడ ప్రెస్ మీట్ పెడతావు నిన్న టీజీ వెంకటేష్ మాట్లాడిన మాటలు లేచిపోయిన మీసం మెలిపిన మొనగాళ్లు కూడా నా ముందు మీసం దించుకునేవారు అని అంటున్నారు అలాంటివారు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తప్ప ఎవరు ఉండరని చెప్పారు వారి పేర్లను చెప్పే దమ్ము మీకుందా మీరంటే నాకు ఎంతో గౌరవం ఉండేదని ఈరోజు నుండి ఆ గౌరవం కూడా లేదని ఈ మీడియా సమావేశంలో చెప్తున్నాను

## యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ



**బనగానపల్లె మే 18నందిపత్రిక** యాగంటి ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ వైభవముగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమము లో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి





## పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లో అందిన అర్జీలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి

## ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 18 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డిపిఓ వై.దోసిరెడ్డి, భీమవరం డిఎల్డివో ఎ.వెంకటలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో మొత్తం 157 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌లో 46 దరఖాస్తులు స్వీకరించబడినట్లు ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు స్వయంగా విని, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు ఆశతో వస్తారని, ప్రతి అర్జీని సానుభూతితో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య మూలాలను గుర్తించి, పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఆకివీడు మండలం అజ్జమూరు గ్రామానికి చెందిన అయ్యన్న అయ్యప్ప అర్జీ సమర్పిస్తూ, తమ ప్రాంతానికి గత 15 రోజులుగా కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోయిందని, చిన్నపిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు. భీమవరం పట్టణంలోని రాయలం ప్రాంతానికి చెందిన వేగేసినవారి వీధి నివాసితులు తమ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై నిల్వవుతూ దోమల ద్వారా వ్యాధులు వ్యాపిస్తున్నాయని తెలిపారు. నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆకివీడు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన గొట్టముక్కల సూర్యనారాయణరాజు తనకు ఉన్న 1.62 సెంట్ల భూమిని సర్వే చేయించి ఫీల్డ్ స్కెచ్ ప్రకారం సరిహద్దులు గుర్తించాలని అర్జీ సమర్పించారు. టి.పి. గూడెం మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన చిగురుపాటి రాంబాబు రోడ్డు ప్రమాదంలో వెన్నుపూస దెబ్బతిని మంచానికే పరిమితమయ్యానని, తనకు వీల్‌చైర్ మరియు వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరారు. పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు గ్రామానికి చెందిన బొడ్డు ముత్యాలమ్మ తన భర్త అనారోగ్యంతో ఇటీవల మరణించారని, జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నానని పేర్కొంటూ వితంతు పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. తాడేపల్లిగూడెం కు చెందిన యండమూరి సుజని తన కుమారుని కంటి చూపు క్రమేపి తగ్గిపోతోందని, వైద్యులు సదరం సర్టిఫికెట్ జారీ చేశారని తెలిపారు. తన కుమారుడికి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా వయోవృద్ధుల సంక్షేమం ట్రిబ్యునల్ సభ్యుడు మేళం దుర్గాప్రసాద్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యువ అసెంబ్లీలో వెలుగోడు యువకులకు గుర్తింపు.



**వెలుగోడు, మే 18 (నంది పత్రిక):** యంగ్ డెమోక్రాట్స్ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూల్ షో మెరిడియన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర యువ అసెంబ్లీ సమావేశంలో వెలుగోడుకు చెందిన యువకులు తౌసీఫ్, ఇంతియాజ్ పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు."ది ఫ్యూచర్ ఇండియన్ డెమోక్రసీ" అనే నినాదంతో ఈ సమావేశానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి యువత, సామాజిక కార్యకర్తలు భారీగా నాయకులు. ప్రజాస్వామ్య పరిరక్షణ, యువత పాత్ర, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజ మార్పులో యువత పాత్ర పోషించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు యువత ముందుండాలని. సామాజికతో యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని సూచించారు.రాష్ట్ర స్థాయి సమావేశంలో వెలుగోడు యువతకు ప్రాధాన్యం లభించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, వివిధ ప్రతినిధులు మరియు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమానవ సౌభ్రాతృత్వం, ఖురాన్ సందేశం




**నంది పత్రిక– మే 19:–** నేటి వేగవంతమైన కాలంలో వార్తాపత్రికలు విప్పాలన్నా, సామాజిక మాధ్యమాలను గమనించాలన్నా ఒకరకమైన ఆందోళన కలగడం సహజం. సాంకేతికత పెరిగి లోకం ఒక చిన్న గ్రామంగా మారినప్పటికీ, మనుషుల మధ్య ఉండవలసిన పరస్పర విశ్వాసం, ప్రేమాభిమానాలు సవాలుకు గురవుతున్నాయి. విభిన్న మతాలు, భాషలు, సంప్రదాయాల సమ్మేళనమైన మన దేశంలో 'సామాజిక సామరస్యం' అనేది కేవలం ఒక పదం కాదు, అది మన జీవన నాడి. శతాబ్దాలుగా భారతదేశం 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సూత్రంతో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. మన ఆహారపు అలవాట్లు, పండుగలు, ఆచారాలలో ఒకదానికొకటి పెనవేసుకున్న అనుబంధం ఉంది. అయితే, కొన్ని స్వార్థపూరిత శక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నప్పుడు, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా, ఇస్లాం బోధనల వెలుగులో మన పాత్రను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. దైవిక ప్రణాళికలో వైవిధ్యం..మానవ వైవిధ్యం అనేది భగవంతుని సృష్టిలోని అద్భుతమని ఖురాన్ చాటిచెబుతోంది. "ఓ మానవులారా..! మేము మిమ్మల్ని ఒకే పురుషుడు, ఒకే స్త్రీ నుండి సృష్టించాము. మీరు ఒకరినొకరు పరిచయం చేసుకోవడానికి, అర్థం చేసుకోవడానికే మిమ్మల్ని

# నవోదయ ప్రవేశ పరీక్ష లో సత్తా చాటిన "కావ్య"



**నందికొట్కూరు మే 18(నంది పత్రిక )** మిడుతూరు గ్రామానికి చెందిన కిష్టమ్మ సాంబశివుడు,సావిత్రి కుమార్తె కావ్య బనవాసిలోని జవహర్ నవోదయ పాఠశాలకు ఆరవ తరగతిలో చేరుటకు ఎంపిక అయ్యారు.ఈ విద్యార్థిని ఈమధ్యే మిడ్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(రెగ్యులర్)లో 5వ తరగతి పూర్తి చేసుకుంది. ఏపీ మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో కూడా ఈ విద్యార్థిని మొదటి ర్యాంక్ సాధించడం విశేషం.ఒక గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని నవోదయ పాఠశాలలో ఉచిత సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు క్రిష్టమ్మ సాంబశివుడు,సావిత్రి సోదరుడు కార్తీక్ ఆనందం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వారు హెచ్.ఎం. ప్రేమ్ కుమార్, క్లాస్ టీచర్ సుజాత,టీచర్లు సుమిత్రా శోభారాణి, శివనాగరత్నమ్మ, రాముడు, శాంతి తదితరులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలి

## ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలి

## పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో వచ్చిన అర్జీలు 246

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...




**ఏలూరు,బ్యూరో చీఫ్ మే, 18 నంది పత్రిక** పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీలు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ధరఖాస్తుదారులతో మాట్లాడి నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని, సమస్యలు పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులకు శాఖా పరమైన చర్యలు తప్పవని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో వచ్చిన అర్జీలు 246 స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.

**అందిన అర్జీలలో కొన్ని....** ఏలూరు శనివారపుపేట కు చెందిన కోరుకొండ శ్రీనివాసరావు తన దరఖాస్తులో తమ ఇంటికి వెళ్లే దారిని శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆక్రమణ చేసి గోడను నిర్మించారని, సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.. పెదవేగి మండలం అమ్మపాలెంనకు చెందిన ఎన్. కాంతారావు తన దరఖాస్తులో తమ ఇంటి స్థలంలో పక్కవారితో సరిహద్దు సమస్యలు ఉన్నాయని పరిష్కరించాల్సిందిగా కోరగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. . నిడమర్రు మండలం గుణపర్రు గ్రామానికి చెందిన ఐ.వి.ఎస్. రంగమన్నారు తన దరఖాస్తులో తమ గ్రామంలో అక్రమంగా రొయ్యల చెరువులు తవ్వుతున్నారని, నిలుపుదల చేయవలసిందిగా కోరగా వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. కామవరపుకోటకు చెందిన జి. సత్యనారాయణ తన దరఖాస్తులో కామవరపుకోటలో కోటగట్టు కాల్వపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలియజేయగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ని కలెక్టర్ ఆదేశించారు. కామవరపుకోటకు చెందిన తమ గ్రామంలో పంచాయతీ అధికారులు ఆక్రమణదారులను సమర్థిస్తున్నారని, ఆక్రమణలు తొలగించాలని కోరగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ని కలెక్టర్ ఆదేశించారు. వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము గ్రామానికి చెందిన కె. పుల్లమ్మ తన దరఖాస్తులో తన 3 ఎకరాల భూమిని పోలవరం ప్రాజెక్ట్ కు అందించానని, పునరావాస ప్యాకేజి అందించాలని కోరగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని భూసేకరణల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టబద్ధ దత్తత ద్వారా అనాథ చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు

**9 నెలల చిన్నారికి ఇంచార్జి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఫైనల్ దత్తత ఉత్తర్వుల అందజేత**

**అక్రమంగా పిల్లల కొనుగోలు, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం బ్యూరో చీఫ్ మే 18నంది పత్రిక** జిల్లా శిశు గృహ కేంద్రంలోని ప్రత్యేక దత్తత విభాగంలో ఆశ్రయం పొందుతున్న 7 నెలల వయస్సు గల ఆడ శిశువును ఈ ఏడాది మార్చి 17న కర్ణాటక రాష్ట్రానికి చెందిన దంపతులు చట్టబద్ధంగా దత్తత స్వీకరించినట్లు జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ సిఎఆర్ఎ నిబంధనల ప్రకారం దత్తత ప్రక్రియ పూర్తయిన అనంతరం 60 రోజులలోపు జిల్లా కలెక్టర్ ద్వారా ఫైనల్ దత్తత ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భీమవరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దత్తత తల్లిదండ్రులకు ఫైనల్ దత్తత ఉత్తర్వులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు దేశవ్యాప్తంగా సిఎఆర్ఎ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దేశవ్యాప్తంగా దత్తత ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. దత్తత కార్యక్రమం ద్వారా అనాథ పిల్లలకు మంచి కుటుంబ వాతావరణం లభించడంతో పాటు వారి భవిష్యత్తు సురక్షితంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి ప్రేమ, సంరక్షణ, విద్య, భద్రత కలిగిన కుటుంబ వాతావరణం అందించడం సమాజ బాధ్యత అని అన్నారు. చట్టవ్యతిరేకంగా పిల్లలను కొనుగోలు చేయడం, అమ్మకాలు జరపడం వంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడైనా వెలుగులోకి వస్తే సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా చట్టబద్ధమైన దత్తత విధానాన్నే అనుసరించాలని సూచించారు. దత్తత అనంతరం పిల్లల యోగక్షేమాలను పర్యవేక్షించేందుకు సంబంధిత దత్తత సంస్థ ద్వారా రెండు సంవత్సరాలపాటు "పోస్ట్ అడాప్షన్ ఫాలోఅప్" ప్రక్రియ అమలు చేయబడుతోందని తెలిపారు. ఫాలోఅప్ నివేదికలను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా అప్లోడ్ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, శిశు గృహ మేనేజర్ స్వాతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి : ఎమ్మెల్యే డా. దాసరి సుధ




**బద్వేల్, మే 18( నంది పత్రిక):** పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ ఆర్డీవోకు ఎమ్మెల్యే దాసరి సుధా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్, డీజిల్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారుతుందని తెలిపారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం ధరలను పెంచడం ద్వారా ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ ధరల పెంపు వల్ల రైతాంగంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు రవాణా ఖర్చులు పెరిగి మార్కెట్‌లో అన్ని వస్తువుల ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇంధన ధరల పెంపు పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్లు పెట్టగానే తల్లి ఆక్టోపస్‌కు మరణశాసనం.. కారణం ఇదే!



ప్రకృతిలో కొన్ని జీవుల జీవిత చక్రాలు అత్యంత ఆశ్చర్యకరంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఆక్టోపస్ ఒకటి. తల్లి ఆక్టోపస్ జీవితం ఓ విషాద గాథ. తన పిల్లల జననం కోసం అది తన మరణాన్ని తానే రాసుకుంటుంది. గుడ్లు పెట్టిన క్షణం నుంచి దాని శరీరం నెమ్మదిగా స్వయం–విధ్వంసం వైపు ప్రయాణిస్తుంది. ఇది జీవశాస్త్రపరంగా నిర్దేశించబడిన ఓ క్రూరమైన, కానీ అద్భుతమైన ప్రక్రియ. ఆడ ఆక్టోపస్ గుడ్లు పెట్టగానే ఆహారం తీసుకోవడం, వేటాడటం వంటి పనులన్నీ పూర్తిగా మానేస్తుంది. తన పూర్తి సమయాన్ని, శక్తిని ఆ గుడ్లను కాపాడటానికే కేటాయిస్తుంది. ఈ మార్పుకు కారణం దాని కళ్ల వెనుక ఉండే 'ఆప్టిక్ గ్రంథులు'. గుడ్లు పెట్టిన వెంటనే ఈ గ్రంథులు కొన్ని ప్రత్యేకమైన హార్మోన్లు, స్టెరాయిడ్ సమ్మేళనాలను విడుదల చేస్తాయి. ఇవి శరీరాన్ని లోపలి నుంచి నాశనం చేయడం ప్రారంభిస్తాయి. షికాగో యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం, ఈ సమయంలో కొలెస్ట్రాల్ జీవక్రియకు సంబంధించిన జన్యువులు అత్యంత చురుగ్గా మారతాయి. ముఖ్యంగా 7–డీహైడ్రోకొలెస్టరాల్ (7–డీహెచ్ సీ) అనే రసాయనం ఈ మరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుందని 2022లో 'కరెంట్ బయాలజీ' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం స్పష్టం చేసింది.

# సబ్ జైలు ను ఆకస్మికంగా తనిఖీలు చేసిన జడ్జిలు

**నందికొట్కూరు మే 18(నంది పత్రిక )** న్యాయ సేవాధికార సంస్థల సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి బి లీలా వెంకట శేషాద్రి మరియు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి.దివ్య సోమవారం పట్టణం లోని స్థానిక నందికొట్కూరు సబ్ జైలును ఆకస్మికంగా తనకి చేసి కారాగారంలో ఉన్న ముద్దాయిలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి లు ముద్దాయిల యొక్క కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేక న్యాయవాదిని నియమించుకోలేని ముద్దాయి లకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. 70 సంవత్సరాలు పైబడి ఎవరైనా ముద్దాయిలు ఉన్నారా అని ఆరా తీశారు.అనంతరం జైల్లోని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ల ద్వారా ఉచితంగా న్యాయ సేవలను గురించి మరియు న్యాయ సలహాలను పొందవచ్చునన్నారు. ఏదేని న్యాయ సేవల సమస్యల కోసం ఉచిత న్యాయవాది ద్వారా కానీ లేదా ఆన్లైన్ ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ 15100 ద్వారా గాని ఫిర్యాదు చేసుకొనవచ్చునని తెలిపారు . అనంతరం జైలు పరిసర ప్రాంతాలను మరియు భోజన వసతులు, వైద్య సదుపాయాల గురించి జైలు ఇన్చార్జి సూపర్డెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జైలు ఇన్చార్జి అధికారి శ్రీనివాసులు, ప్యానల్ న్యాయవాది కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారి కే ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జన గణన లో పురోగతి తీసుకొని రావాలి

**జలధార-జలహారతి ఉన్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలి**

**ఉపాధి హామీ శ్రామికులకు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలి**

**ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**జన గణన లో పురోగతి తీసుకొని వచ్చి, రాష్ట్రంలో కర్నూలు జిల్లాను ఉన్నత స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను, తహసిల్దార్ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సెన్సస్, హౌసింగ్, బడి పిలుస్తుంది, జలధార - జలహారతి తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన లో వెనుకబడి ఉన్నామని, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేటర్స్ ఫీల్డ్ కి వెళ్తున్నారా లేదా, టార్గెట్ ఎంత, ఎంత సాధించారు అన్న వివరాలను ఎప్పటికపుడు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఎన్యూమరేటర్స్ ఏ విధంగా చేస్తున్నారని పరిశీలించడానికి క్షేత్ర స్థాయిలో తనిఖీ లు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిన్నటి రోజున 22 వేలు లక్ష్యం ఉంటే కేవలం 4 వేలే చేశారని కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు? ఈ విధంగా చేస్తే నిర్దేశించిన లక్ష్యాలను సాధించలేమన్నారు. 12 వేలు లక్ష్యం ఉంటే కేవలం 4 వేలు చేశారని కలెక్టర్ ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. రేపటిలోగా పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేసి, పురోగతిని మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా జన గణన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జలధార జలహారతి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. అదే విధంగా ప్రారంభమైన పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి ఎక్సవేటర్ లు ఏర్పాటు చేశామని, వీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకొని త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రామికులకు ఉపాధి పనులు కల్పించడంలో గోనెగండ్ల, పెద్ద కడుబూరు, కోసిగి, బెలగల్, కృష్ణగిరి, ఓర్వకల్లు మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు. ఉపాధి పనులు పనులు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించకపోవడం ద్వారా ఎన్ఎమ్ఎమ్ఎస్ అటెండెన్స్ పురోగతి వెనుకబడి ఉందన్నారు. గ్రామాల్లో అబ్జర్వేషన్ వెల్స్ లో ఎక్కడ ఎంత వాటర్ ఉంది అనేది అబ్జర్వేషన్ చేసి, మనం ఈ వర్క్స్ అన్నీ చేసిన తర్వాత, మళ్ళీ వర్షాలు పడిన తర్వాత ఎంత వచ్చిందనే వివరాలు ఉండాలని సంబంధిత పనులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో చేయించాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్ల నుండి వచ్చే పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోని క్లాస్ 1 లో చేర్పించాలన్నారు. తద్వారా అడ్మిషన్ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) చాలా బాగున్నాయన్నారు. అంగన్‌వాడీ నుండి క్లాస్ 1 కి వచ్చే అడ్మిషన్ల శాతం ప్రస్తుతం చాలా తక్కువగా ఉందని, దీనిని మెరుగుపరచాలన్నారు. రీ-అడ్మిషన్లు (ప్రైవేట్ నుండి ప్రభుత్వ స్కూళ్లకు) ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. వసతులు సరిగ్గా లేని, అలాగే అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే టీచర్ ఉన్న ప్రైవేట్ పాఠశాలల (సి-కేటగిరీ స్కూళ్లు) నుండి పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ రీ-అడ్మిషన్ల శాతం కేవలం 1.85% మాత్రమే ఉందని, కాబట్టి ఈ శాతం ను మెరుగుపరచాలన్నారు. దీనిపై మండల విద్యాధికారులతో (వీజూం) మండలాల వారీగా సమీక్ష జరపాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. ఎన్రోల్మెంట్ ప్రక్రియలో ఆదోని, కర్నూలు అర్బన్, కోడుమూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.హౌసింగ్ కి సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం మొత్తం 5,915 ఇళ్ల నిర్మాణాలను ఆగస్టు 15 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజినీర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ నెలలో ఆర్ఎల్ దశలో ఉన్న 1,680 ఇళ్లను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలను సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా, పీఎంఏవై గ్రామీణ్ పథకానికి సంబంధించి సర్వే పూర్తయిన దరఖాస్తులపై గ్రామసభలను జూన్ 10వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్వర్ణగ్రామస్వర్ణవార్డు సిబ్బంది ద్వారా కౌశలం పరీక్షలను నిర్వవిస్తుందన్నారు. నమోదు చేసుకున్న ప్రతి ఒక్క అభ్యర్థి పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్ష తేదీ, సమయం వివరాలు అభ్యర్థులకు డిజిటల్ అసిస్టెంట్ సిబ్బంది 2 రోజుల ముందే చెప్పే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, గ్రౌండ్ వాటర్ ఎస్ఈ, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డిఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, జిల్లా సెన్సస్ ఇంచార్జి నోడల్ అధికారి దీపక్ భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 వరకు వార్డుల పునర్విభజన ముసాయిదాపై సలహాలు, సూచనల స్వీకరణ.

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి)శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 18నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24వ తేదీ జారీ చేసిన జీవో నెంబర్ 570, సిడిఎంఏ వారి ఉత్తర్వులు తేదీ.25-04-2026 ఆర్ఓసి నం.13032/2/2026/ఎ1-1 మేరకు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 50 ఎన్నికల వార్డులను 66 వార్డులుగా పునర్విభజనకు సంబంధించి ప్రతిపాదిత ముసాయిదాను సోమవారం నుండి ప్రచురించినట్లు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుల సరిహద్దులతో కూడిన ప్రతిపాదిత ముసాయిదాను అధికారికంగా ప్రచురించి, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ ముసాయిదాను రూపొందించినట్లు పేర్కొన్నారు. ముసాయిదాపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు ఏవైనా ఉంటే ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నగరపాలక కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగంకు వ్రాతపూర్వకంగా సమర్పించాలని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) ఆ ప్రకటనలో కోరారు.

## దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం సహకారం

**కలెక్టరేట్ ఆవరణంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి పరికరాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు వీలుగా ప్రభుత్వం తగిన సహకారం అందజేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు ట్రై సైకిళ్లు 08, వీల్ చైర్స్ 06, వినికిడి లోపం ఉన్న ఇద్దరికి 02 వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు. శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతోమంది దివ్యాంగులు విద్య, ఉద్యోగాలు, క్రీడలు మరియు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. వారికి అవసరమైన సదుపాయాలు, ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత ఆత్మస్థైర్యం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దివ్యాంగుల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌తో మాట్లాడుతూ... ఇప్పటివరకు దివ్యాంగులకు అందజేసిన సహాయక పరికరాల వివరాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ అంశంపై కొన్ని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో అర్హులైన దివ్యాంగులకు మాత్రమే పరికరాలు అందించాలన్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాయస్ ఫాతిమా, సిబ్బంది, లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## స్వర్ణగ్రామస్వర్ణవార్డు కార్యాలయాల్లో కౌశలం పరీక్షల నిర్వహణ

**అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** స్వర్ణగ్రామస్వర్ణవార్డు కార్యాలయాల్లో కౌశలం పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని, పరీక్షలకు అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్వర్ణగ్రామస్వర్ణవార్డు సిబ్బంది ద్వారా కౌశలం సర్వే నిర్వహించి అభ్యర్థుల నమోదును చేపట్టిందని, నమోదు చేసుకున్న అభ్యర్థులు కౌశలం పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష తేదీ, సమయం వివరాలు అభ్యర్థులకు వాట్సాప్ మరియు ఈ-మెయిల్ ద్వారా పంపించబడతాయన్నారు. వారికి కేటాయించిన స్లాట్ ప్రకారం సంబంధిత స్వర్ణగ్రామస్వర్ణవార్డు కార్యాలయాల్లో పరీక్షలకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఒకవేళ పరీక్షలో ఉత్తీర్ణులు కాకపోతే మళ్లీ రీ-షెడ్యూల్ ద్వారా మరోసారి పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. కౌశలం పరీక్షలు ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో స్వర్ణగ్రామస్వర్ణవార్డు కార్యాలయాల్లో నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల్లో అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా వివిధ కంపెనీలు ఎంప్లాయిమెంట్ డ్రైవ్ ద్వారా ఇంటర్వ్యూలకు పిలుస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీలు, సమయాల వివరాలను సంబంధిత కంపెనీలు అభ్యర్థులకు తెలియజేస్తాయని, ఇంటర్వ్యూకు హాజరైన వారిలో అర్హులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి కౌశలం పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులందరూ వారికి కేటాయించిన తేదీలు, సమయాల్లో తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు కూడా పూర్తి స్థాయిలో హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పరీక్షల సమయంలో స్వర్ణగ్రామస్వర్ణవార్డు సిబ్బంది కార్యాలయాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలు మూసివేయడం వల్ల గానీ, సంబంధిత సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల గానీ ఏ ఒక్క అభ్యర్థి పరీక్ష రాయకుండా వెనుదిరిగే పరిస్థితి తలెత్తితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేసినందుకు హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు.



**కేసముద్రం, మే 18(నంది పత్రిక):**తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కె.కేశవరావ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం పట్ల కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను త్వరితగతిన గుర్తించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. కమిటీ వెంటనే విధివిధానాలు ప్రకటించి, కాంగ్రెస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల నివాస స్థలం, డబుల్ బెడ్ రూం, ఉద్యమకారుల గుర్తింపు, మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం, అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మాజీ పిసిసి సభ్యులు గుగులోత్ దస్రూనాయక్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని, కమిటీ కాలయాపన చేయకుండా వెంటనే హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, జెఏసి పూర్వ కన్వీనర్ మోడెం రవీందర్ గౌడ్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కర్పూరపు మురళి, తోట సుధాకర్, జల్లె జయరాజ్, బాలు మోహన్, సోమారపు వెంకటయ్య, చుంచు సూరయ్య, కీర్తి సమ్మయ్య, మాందాటి ఆంజనేయులు, నానబాల దూడయ్య, నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కె.ఎల్.రావ్

భారతదేశ నీటిపారుదల చరిత్రను మార్చిన హీరాకుడ్, భాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్. రావు అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. సోమవారం అమరావతి సచివాలయంలో పద్మభూషణ్ డాక్టర్. కె.ఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్. కె.ఎల్ రావు సేవలు అందరికీ స్ఫూర్తి దాయకం, ఆదర్శనీయం అని అన్నారు.ఈ రోజు అందరం మాట్లాడుకుంటున్న నదుల అనుసంధానం గురించి, దేశంలో మొదటి సారిగా ప్రతిపాదించిన వ్యక్తి కె.ఎల్.రావు అని అన్నారు. అందుకే ఆయన మనకు ఒక స్ఫూర్తి అని మంత్రి నిమ్మల తెలిపారు. దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని, గంగా, మహానది, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, వంటి నదుల అనుసంధానంతోనే సాధ్యమౌతుందని ప్రగాఢంగా నమ్మిని వ్యక్తి కె.ఎల్ రావు అని అన్నారు.కె.ఎల్ రావు స్ఫూర్తిని నాడు వాజ్‌పేయ్, నేడు ప్రధాని మోధీ అందిపుచ్చుకున్నారని, ముఖ్యంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టి సీమ నిర్మాణం ద్వారా గోదావరి నుండి కృష్ణాకు గోదావరి జలాలను తరలించి నదుల అనుసంధాన కార్యక్రమానికి భీజం వేశారని తెలిపారు. నాడు 1300 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే, 5ఏళ్ళలోనే 50వేల కోట్ల ఆదాయం సృష్టించిందని స్పష్టం చేశారు. భవిష్యత్ లో కూడా కె.ఎల్ రావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా, నదుల అనుసంధానం ద్వారా రాష్టాన్ని సుభిక్షం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, జలవనరుల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్సీలు నరసింహమూర్తి, వరప్రసాద్, సిఈలు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

**ఆటోకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన వ్యక్తం చేసిన సిపిఎం నాయకులు**

**కేసముద్రం, మే 18(నంది పత్రిక):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో ఆటోను తాళ్లు కట్టి లాగుతు ఆందోళన, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ప్రతి నెల పెంచడం వల్ల, జీవనోపాధి కోసం ఆటోలు నడుపుతున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వినియోగదారులకు ధరలు తగ్గించలేదు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయని పొదుపు సూత్రాలు చెబుతున్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర సరుకుల ధరలుపెరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీల లాభం కోసం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకొని ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, నీరుటి జలంధర్, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, ఎండి యాకుబ్ పాషా, ఆటో కార్మికులు బెజ్జం నాగరాజు, ఎండి రబ్బాని, యాకన్న, పాషా తదితరులు పాల్గొన్నారు.



## అధిక జేష్ఠ్యం..ఆరంభం శుభకార్యాలకు అనువు కాదు

ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ఆరంభమయ్యింది. అధిక మాసం అంటే అనే సందేహాలు వస్తుంటాయి. ఒకే సంవత్సరంలో ఒకే పేరున్న మాసం రెండు సార్లు వస్తే మొదటిదాన్ని అధికం అని, రెండవదాన్ని నిజమాసమని, శుద్ధం అని అంటారు. హిందూ పంచాంగం చంద్రుడి గమనాన్ని అనుసరిస్తుంది, అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ సూర్యుని ఆధారంగా ఉంటుంది. చాంద్రమాన సంవత్సరం సుమారు 354 రోజులు ఉండగా, సౌర సంవత్సరం 365 రోజులు ఉంటుంది. ఈ రెండు మధ్య వచ్చే వ్యత్యాసం వల్ల ప్రతి సంవత్సరం 10,11 రోజుల తేడా ఏర్పడుతుంది. ఈ తేడా ఒక నెలకు చేరినప్పుడు, సుమారు మూడు సంవత్సరాలకు ఒకసారి అదనపు నెలను జోడిస్తారు. దానినే అధిక మాసం అంటారు. ఇది కాలమానం సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మతపరంగా ఇది ఆధ్యాత్మిక సాధనకు అత్యుత్తమ సమయంగా భావించబడుతుంది. ఈ ఏడాది మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అయ్యింది. 'అసంక్రాంతి మాసో అధికమాసః' అని సనాతన ధర్మశాస్త్రంలో వివరించి ఉంది. అంటే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణించడాన్ని సంక్రమణం లేదా సంక్రాతి అంటారు. ఏ మాసంలో అయితే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించడో ఆ మాసాన్ని అధిక మాసమని అంటారు. పురాణ కథల ప్రకారం, ఈ అదనపు మాసాన్ని మొదట మల మాసం అని పిలిచేవారు. దానిని శుభకార్యాలకు అనుకూలంగా భావించలేదు. ఏ దేవుడు కూడా దీనికి అధిపతిగా ఉండటానికి ముందుకు రాలేదు. అప్పుడు శ్రీమహావిష్ణువు.. తన పేరు అయిన 'పురుషోత్తమ'ను దీనికి ఇచ్చాడు. అప్పటి నుండి ఇది 'పురుషోత్తమ మాసం'గా ప్రసిద్ధి చెందింది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత





## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్‌తో కలిసి ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్

**కేసముద్రం, మే 18(నంది పత్రిక):** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సమస్యలను నిష్పక్షపాతంగా, నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించడమే అధికారుల మొదటి ప్రాధాన్యత కావాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, జిల్లా స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, వారి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో నమోదైన ప్రతి అర్జీని ఆయా శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. ఎలాంటి జాప్యం లేకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించాలి. కేవలం నివేదికల కోసమే కాకుండా, బాధితుడికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఒకవేళ సమస్య తిరస్కరణకు గురైతే, దానికి గల స్పష్టమైన కారణాలను అర్జీదారునికి లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, సంక్షేమ శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ భూ సమస్యలు, ఇతర సామాజిక సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ధరణి సమస్యలు, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, భూ వివాదాలు, స్థానిక సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేస్తూ, వీలైనంత త్వరగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు. మహబూబాబాద్ మండలం చొక్లాతండాకు చెందిన భూక్య సుందర్ నాయక్ చోక్లాతండ గ్రామ పంచాయితీ మేఘ్యా తండలో నీటి కొరత ఉండటం వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు వేరే చోటు నుండి నీరు తెచ్చుకోవడం ఇబ్బందులకు గురి అవుతున్నారని చొక్లా తండ గ్రామ పంచాయతీలో, మేగ్యాతండలో రెండు బోర్లు వేయించి ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బయ్యారం మండలం మిర్యాలపెంట గ్రామ పంచాయతీలోని పి.హెచ్.సి లో ఎం.బి.బి.ఎస్ డాక్టర్ ని నియమించాలని జిల్లా కేంద్రానికి గ్రామం దూరంగా ఉందని, గ్రామ ప్రజలు వైద్యం విషయంలో చాల ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పి.హెచ్.సి లో ఎం.బి.బి.ఎస్ డాక్టర్ ని నియమించి వైద్య సేవలు అందించాలన్నారు. ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మెన్ వర్స ప్రకాష్ బయ్యారం మండలం లోని కొత్తపేట గ్రామ పంచాయతీలో కొత్తపేట, గంధంపల్లి రెవెన్యూ గ్రామంలో గల ప్రభుత్వ భూములను ఏజెన్సీ యాక్ట్ ప్రకారం గిరిజనేతరులు ప్రభుత్వ భూములు ఏవిధంగా అనుభవిస్తున్నారో వారికి ఆ హక్కు ఏవిధంగా సంక్రమించినదో తెలుపాలని, కొత్తపేట, గంధంపల్లి రెవెన్యూ గ్రామములలో గల ప్రభుత్వ భూములను సర్వే చేపించి ఆ భూములను ప్రభుత్వ పరిధిలోని తీసుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 132 దరఖాస్తులు వచ్చాయి. మక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులను డబ్బులు వసూలు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత రెండు మూడు రోజుల నుండి రికార్డు స్థాయిలలో కొనుగోలు తరలింపు జరుగుతుందని మరింత అంకితభావంతో పనిచేసి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన యువజన క్రీడా దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతపై పోలీసుల అవగాహన ర్యాలీ

### నందవరం గ్రామంలో మహిళలు, చిన్నారుల రక్షణపై అవగాహన కార్యక్రమం



**బనగానపల్లె, మే 18 నంది పత్రిక** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణ, రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తూ సోమవారం సాయంత్రం పోలీసులు ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు.నందివర్గం పోలీస్ స్టేషన్ ఎస్సై భూపాలుడు, బనగానపల్లె యూపీఎస్ ఎస్సై కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళా భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు.అనంతరం చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద గ్రామ మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భూపాలుడు, యూపీఎస్ ఎస్సై కల్పన లు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో డయల్-100, డయల్-112 సేవలు, దిశ యాప్ మహిళలకు మరియు ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల బాలికలు శారీరక, మానసిక, సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామ ప్రజలకు వివరించారు.అలాగే సెల్‌ఫోన్ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు పంపడం, సోషల్ మీడియా యాప్‌లలో వ్యక్తిగత వివరాలు షేర్ చేయడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు.పోక్సో చట్టం గురించి మహిళలకు వివరించి, చిన్నారుల రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఓటీపీలు ఇతరులకు చెప్పడం వల్ల మోసాలకు గురయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.25,116 విరాళం

### దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో సత్కారం



**బనగానపల్లె, మే 18 నంది పత్రిక** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధి కోసం కడప జిల్లా ప్రొద్దుటూరు వాస్తవ్యులు మోతుకూరు అశోక్ కుమార్ కుటుంబం రూ.25,116 విరాళాన్ని అందజేశారు.మోతుకూరు అశోక్ కుమార్ వారి ధర్మపత్ని అర్చన, కుమారుడు తన్విష్ అభినవ్ కలిసి ఆలయ అభివృద్ధి నిమిత్తం ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దాత కుటుంబాన్ని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసింది






## మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డప్రతినిధి మే 18,నంది పత్రిక :** అధికారంలోనికి రాకముందు అమలు చేయలేని హామీలను గుప్పించి అధికారంలోనికి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం వరకు కార్యకర్తలు నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ఆటోను తాడుతో లాగి వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ మండల తహశీల్దారు జ్యోతి రత్నకుమారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పెట్రోల్ బంకు కనిపించిన ప్రతి చోట ఆంధ్రలో ఇంత రేటు పక్క రాష్ట్రాల్లో ఇంత రేటు అని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లోవ్యత్యాసాలు చూపిన అంశాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగా బాధుడే బాదుడు అనే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు ధరలు పెరుగుతుంటే ఎందుకు పెదవి మెదపడం లేదని ప్రశ్నించారు. అన్ని అంశాల్లో తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా ఎక్కడ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపమని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు చేసి ఎన్నికల ఫలితాలు వచ్చిన పది రోజుల్లోనే మాట మార్చి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని విమర్శించారు. పెట్రోలు డీజిల్ పెంపు అన్ని రంగాలపై ప్రభావం చూపుతుందన్నారు. బ్యాటరీ వాహనాలు వాడాలని సూచిస్తున్నారని ఇది సాధ్యమయ్యే పనేనా అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగంలో యాంత్రిక పరికరాలు డీజిల్ పై ఆధారపడి పని చేస్తాయని పంట కోతలు, పొలం దున్నడం, నీటి సరఫరా, ఆయిల్ ఇంజన్లు వంటి అంశాలు పూర్తిగా డీజిల్ పైనే ఆధారపడి ఉంటాయన్నారు. కొరతను ఎలా తగ్గిస్తారని, రైతులకు ఏమైనా బ్యాటరీ పరికరాలు ప్రత్యామ్నాయంగా అందించారా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమిప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో రాష్ట్ర ప్రజలంతా గుర్తించాలని సూచించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం నిర్వహించిన సమావేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగితే ఏమి చేయాలి పెట్రోల్, డీజిల్ గ్యాస్ తమ ఇంట్లో తయారు అవుతాయా అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ధరలు పెరగవు అని భరోసా ఇచ్చి, సంపద సృష్టిస్తామని చెప్పి సంపద సృష్టించకపోగా ప్రజలపై భారం మోపి వెన్ను విరుస్తున్నారు. ప్రజలను దారుణంగా మోసం చేసిన అంశం రాష్ట్ర ప్రజలందరూ గమనించాలని సూచించారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూ లూరు నరసింహారెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షులు నాసారి నరసింహ ప్రసాద్, శివనాగిరెడ్డి, ఓబులంపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కేకే రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, చింతకుంట్ల రాజారెడ్డి. మాదం చెన్నయ్య మాదం కిషోర్ రమేష్ గౌడ్ బాబు వైకాపా నాయకులు గంగుల అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభాల సృష్టికర్తలు... మన పాలకులు !

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతినిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది.

## తిలక్ వర్మతో అఫైర్ అంటూ వార్తలు... ప్రకటన విడుదల చేసిన శ్రీలీల టీమ్


**నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మపై వస్తున్న పుకార్లపై స్పందన**

**డేటింగ్ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, అవాస్తవమని ప్రకటన**

**ఇద్దరూ ఇప్పటివరకు కనీసం కలుసుకోలేదని స్పష్టం చేసిన టీమ్**

**నిజానిజాలు తెలుసుకోకుండా కథనాలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి**

ప్రముఖ నటి శ్రీలీల, యువ క్రికెటర్ తిలక్ వర్మ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి ఆమె టీమ్ ఫుల్‌స్టాప్ పెట్టింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా నిరాధారమైన, అవాస్తవ కథనాలని అధికారికంగా స్పష్టం చేసింది. ఈ మేరకు శ్రీలీల బృందం ఒక ప్రకటన విడుదల చేసింది."శ్రీలీల, తిలక్ వర్మకు సంబంధించి వ్యాప్తి చెందుతున్న పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి, అసత్యమైనవి. వారిద్దరూ ఇప్పటివరకు ఒకరినొకరు కనీసం కలుసుకోలేదు, మాట్లాడుకోలేదు కూడా. ఈ ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. వాస్తవ నిర్ధారణ లేకుండా ఇలాంటి కల్పిత కథనాలను ప్రచారం చేయవద్దని కోరుతున్నాం," అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియా ఖాతాలతో పాటు పాటు కొన్ని మీడియా వేదికల్లోనూ కథనాలు వెలువడిన నేపథ్యంలో శ్రీలీల టీమ్ ఈ వివరణ ఇచ్చింది. వ్యక్తిగత విషయాలపై వార్తలు రాసేటప్పుడు మీడియా, సోషల్ మీడియా యూజర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేసింది. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై తరచూ ఇలాంటి పుకార్లు రావడం సహజమే అయినప్పటికీ, ఈ ప్రచారం ఎక్కువ కావడంతో వెంటనే స్పందించి పుకార్లకు అడ్డుకట్ట వేయాలని శ్రీలీల బృందం నిర్ణయించుకుంది. ఈ అధికారిక ప్రకటనతో శ్రీలీల, తిలక్ వర్మ రిలేషన్‌షిప్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.



నంది పత్రిక
మంగళవారం 19 - 05 -2026

# నిబంధనలు సామాన్యులకేనా..?



**అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు..?**

**అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలా..?**

**పార్కింగ్ లేక ప్రజలకు నరకయాతన**

**ఫైర్ సేఫ్టీ నిబంధనలు గాలికొదిలిన యాజమాన్యాలు**

**ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?**

ప్రభుత్వ నిబంధనలు సామాన్య ప్రజలకే పరిమితమా..? పెద్ద పెద్ద కమర్షియల్ భవనాలు, గోడౌన్లు, షాపింగ్ సముదాయాలు నిర్మించే వారిపై మాత్రం చట్టాలు పనిచేయవా..? అనే ప్రశ్నలు ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బలంగా వినిపిస్తున్నాయి. పట్టణాభివృద్ధి పేరుతో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నప్పటికీ, వాటిలో చాలా వరకు ప్రాథమిక భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా కొన్ని కమర్షియల్ షాపులు, గోడౌన్లు, వ్యాపార సముదాయాలు సరైన అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవనాలకు సంబంధించి జిహెచ్ఎంసి అనుమతులు, ఫైర్ సేఫ్టీ (ఎన్ ఓ సి), పార్కింగ్ నిబంధనలు, కమర్షియల్ వినియోగ అనుమతులు ఉన్నాయా లేదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. స్థానిక ప్రజల కథనం ప్రకారం రోడ్లకు ఆనుకొని నిర్మిస్తున్న అనేక కమర్షియల్ భవనాల్లో కనీస పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించడం లేదు. ఫలితంగా రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడం జరుగుతోంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని భవనాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పూర్తిగా విస్మరించబడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపోవడం, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు లేకపోవడం, ఎలక్ట్రికల్ వైరింగ్ సరిగా లేకపోవడం వంటి అంశాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాల ఘటనలను గుర్తు చేస్తూ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు..** ఇదే సమయంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. పలుమార్లు జిహెచ్ఎంసి, పట్టణ ప్రణాళిక అధికారులు, ఫైర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందించినా తనిఖీలు మాత్రం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. కొందరు ప్రభావశీలుల ఒత్తిళ్ల కారణంగా అధికారులు మౌనం పాటిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. "సామాన్యుడు చిన్న షెడ్ వేసుకున్నా నోటీసులు ఇస్తారు. కానీ భారీ కమర్షియల్ భవనాలు అనుమతులు లేకుండా నిర్మించినా అధికారులు ఎందుకు చూడడం లేదు..?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చట్టాలు అందరికీ సమానంగా అమలు కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఇలాంటి పరిస్థితుల వల్ల భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిహెచ్ఎంసి, పట్టణ ప్రణాళిక అధికారులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ సంయుక్త తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (122) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీసీఐ ప్రభుత్వ సంస్థ కాదు.. కేంద్ర సమాచార కమిషన్ కీలక తీర్పు

**ఆర్టీఐ పరిధిలోకి బీసీసీఐ రాదని తేల్చిచెప్పిన సీఐసీ**

**ప్రభుత్వం నుంచి బీసీసీఐ ఎలాంటి నిధులు పొందడం లేదని వెల్లడి**

**చట్టప్రకారం ఏర్పాటైన సంస్థ కానందునే ఈ నిర్ణయం**

**గీతా రాణి అనే మహిళ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసిన కమిషన్**

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పరిధిలోకి రాదని కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) కీలక తీర్పు వెలువరించింది. బీసీసీఐ చట్టప్రకారం ఏర్పాటైన సంస్థ కాదని, ప్రభుత్వం నుంచి గణనీయమైన నిధులు పొందడం లేదని, ప్రభుత్వ నియంత్రణలో కూడా లేదని స్పష్టం చేసింది. అందువల్ల ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 2(ఫ్ర) ప్రకారం దీనిని 'ప్రభుత్వ యంత్రాంగం'గా పరిగణించలేమని తేల్చిచెప్పింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడానికి, జట్టును ఎంపిక చేయడానికి బీసీసీఐకి ఉన్న అధికారం గురించి గీతా రాణి అనే మహిళ 2017లో కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖకు ఆర్టీఐ దరఖాస్తు చేశారు. దీనిపై మంత్రిత్వ శాఖ తమ వద్ద సమాచారం లేదని, బీసీసీఐని ప్రభుత్వ యంత్రాంగంగా ప్రకటించనందున ఈ దరఖాస్తును బదిలీ చేయలేమని బదులిచ్చింది. దీంతో ఆమె సీఐసీని ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై సోమవారం విచారణ జరిపిన సమాచార కమిషనర్ పి.ఆర్. రమేశ్, గీతా రాణి పిటిషన్‌ను కొట్టివేశారు. విచారణ సందర్భంగా బీసీసీఐ తమ వాదనలు వినిపించింది. తాము తమిళనాడు సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదైన ఒక ప్రైవేట్ స్వయంప్రతిపత్తి గల సంస్థ మాత్రమేనని, ప్రభుత్వ నియంత్రణ, యాజమాన్యం లేదా నిధులపై ఆధారపడలేదని వివరించింది. ఈ వాదనలతో ఏకీభవించిన సీఐసీ, బీసీసీఐ సొంతంగా మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టిక్కెట్ల అమ్మకాల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటూ ఆర్థికంగా స్వతంత్రంగా ఉందని పేర్కొంది. గతంలో లోధా కమిటీ సంస్కరణల విషయంలో సుప్రీంకోర్టు బీసీసీఐని 'ప్రజా ప్రాముఖ్యత' ఉన్న సంస్థగా గుర్తించినప్పటికీ, ఆర్టీఐ చట్టం ప్రకారం దానిని 'ప్రభుత్వ యంత్రాంగం'గా ప్రకటించలేదని సీఐసీ గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో, గీతా రాణి దాఖలు చేసిన అప్పీల్‌లో పసలేదని పేర్కొంటూ కమిషన్ దానిని కొట్టివేసింది.

# బాబు డయాగ్నోస్టిక్స్ వ్యవహారంలో కొత్త ఆరోపణలు

**అధికారులు వస్తే మాత్రమే షాప్ మూసివేత..?**

**మిగతా సమయాల్లో యథావిధిగా నిర్వహణపై ప్రజల్లో ఆగ్రహం**

**సెక్షన్ 270, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 125 ప్రకారం చర్యలు ఎక్కడ..?**

**పోలీసుల మౌనంపై అవినీతి అనుమానాలు**

జగద్గిరిగుట్ట ప్రాంతంలోని బాబు డయాగ్నోస్టిక్స్ వ్యవహారం రోజురోజుకూ మరింత వివాదాస్పదంగా మారుతోంది. డీఎంహెచ్‌వో కార్యాలయం ఆర్టీఐ సమాధానంలో "సంస్థను మూసివేశాం" అని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజలు మాత్రం "అధికారులు వచ్చినప్పుడు మాత్రమే షాప్ మూసి ఉంచుతున్నారు, మిగతా సమయాల్లో యథావిధిగా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి" అంటూ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో నేరుగా సంబంధం ఉన్న దయాగ్నోస్టిక్ కేంద్రం ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా కొనసాగడం అత్యంత ప్రమాదకరమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ న్యాయ వ్యవస్థలో ఐపిసి సెక్షన్ 270 ప్రకారం ప్రజలకు ప్రమాదకరంగా వ్యాధులు వ్యాప్తి చెందేలా నిర్లక్ష్యంగా లేదా ప్రమాదకరంగా వ్యవహరించడం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతుంది.

అలాగే బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 125 ప్రకారం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు కలిగించే చర్యలపై తక్షణ నివారణ చర్యలు తీసుకునే అధికారాలు పోలీసులకు ఉన్నాయని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఇంత స్పష్టమైన అంశాలు బయటకు వచ్చినప్పటికీ స్థానిక పోలీసుల నుంచి కఠిన చర్యలు కనిపించకపోవడం ఇప్పుడు అనేక అనుమానాలకు దారితీస్తోంది. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, మీడియా కథనాలు వచ్చినా, ఆర్టీఐలో రిజిస్ట్రేషన్ లేదని అధికారికంగా వెల్లడైనా ఇప్పటికీ కేంద్రం పూర్తిగా సీజ్ చేయబడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. "ఒక సాధారణ చిన్న వ్యాపారి నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే కేసులు పెడతారు. అయితే ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే దయాగ్నోస్టిక్ కేంద్రంపై




ఎందుకు కఠిన చర్యలు లేవు?" అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యం వెనుక ఏదైనా అవినీతి కోణం ఉందా అనే అనుమానాలు కూడా బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, సీపీ సైబరాబాద్, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కాళేశ్వరం అంత్య పుష్కరాలకు 3,360 బస్సులు.. ఛార్జీలు పెంచుతున్నట్లు ఆర్టీసీ వెల్లడి

**ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు**

**రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు**

**ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు రీజినల్ మేనేజర్ వెల్లడి**

**మహాలక్ష్మి ప్రయాణికులకు ఉచిత ప్రయాణం ఉంటుందన్న రీజినల్ మేనేజర్**

కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3,360 బస్సులతో 5,772 ప్రత్యేక ట్రిప్పులను నడపనున్నారు. ఈ మేరకు వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 1 వరకు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమక్షేత్రమైన కాళేశ్వరంలో పుష్కరాలు జరుగుతున్నాయని, ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక రవాణా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5,772 ట్రిప్పులు నడిపేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. రీజియన్‌లోని హన్మకొండ, వరంగల్ 1, వరంగల్ 2, పరకాల, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, తొర్రూరు, మహబూబాబాద్ డిపోల నుంచి కాళేశ్వరానికి 59 ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. హన్మకొండ బస్టాండ్ నుంచి మరిన్ని ప్రత్యేక బస్సులు ఉంటాయని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల నుంచి నడిచే ఆర్టీసీ ప్రత్యేక బస్సులకు 50 శాతం అదనంగా వసూలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి ప్రయాణికులకు యథావిధిగా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని అన్నారు.

# పరిశ్రమల లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై మాక్ డ్రిల్






జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ మార్గనిర్దేశకత్వంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణపై హిందుస్థాన్ పెట్రోల్ కార్పొరేషన్ లిమిటెడ్ సర్వే నెం. 513, చీఎ 202, వరంగల్ రోడ్డు ఘట్కేసర్ లో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి పరిశ్రమల లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఒక ట్యాంక్ నుండి మరొక ట్యాంకు కు ఆయిల్ షిఫ్టింగ్ చేసేటప్పుడు ఆకస్మాత్తుగా ఆయిల్ ఓవర్ ఫ్లో అయ్ ఫ్లాష్ ఫైర్ జరిగింది. సెక్యూరిటి సిబ్బందిఈ ప్రమాదాన్ని గుర్తించి, కంట్రోల్ రూం కు సమాచారం అందించారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్, ఆర్ డి ఎఫ్, మెడికల్, ఫైర్, ఇండస్ట్రియల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పోలీస్, ట్రాఫిక్, సివిల్ సప్లై, అనిమల్ హస్బండరీ, రెవెన్యూ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, జిహెచ్ఎంసి బృందాల ప్రమేయంతో ప్రమాద తీవ్రతను తగ్గించే చర్యలు చేపట్టారు. ఈ ఫైర్ యాక్సిడెంట్ పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ అంశంపై తీసుకోవాల్సిన అత్యవసర నివారణ చర్యలు, జాగ్రత్తలు పై వివిధ శాఖల సమన్వయంతో ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్ లో ఎన్డీఆర్ఎఫ్, ఆర్ డి ఎఫ్, మెడికల్, ఫైర్, ఇండస్ట్రియల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పోలీస్, ట్రాఫిక్, సివిల్ సప్లై, అనిమల్ హస్బండరీ, రెవెన్యూ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, జిహెచ్ఎంసి శాఖ వారు ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. సమాచార శాఖ మీడియా పాయింట్ ఏర్పాటు చేసి వాస్తవ వార్తలను, ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములైనారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com